VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
91(40) 27628184, 27674037
victoria.ashoknagar@gmail.com
www.victoriaoverseas.com
AAERI QEAC No. E334

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 291, పేజీలు - 08
శనివారం, మార్చి 8, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

- Host On Your Domain
- Hosting / Admin Panel
- Page Builder / Social Links
- Responsive Design
- Advertisement Spaces
- Search Engine Optimization
- XML Sitemap
- Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

## దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకోవడానికే...

# డీలిమిటేషన్



- మీడియా సదుస్సులో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- దక్షిణాదిలో బీజేపీకి తగిన ప్రాతినిధ్యం లేదని వెల్లడి
- ఏ ఒక్క దక్షిణాది రాష్ట్రంలోనూ అధికారంలో లేదని వివరణ
- ఏపీలో కేవలం జూనియర్ భాగస్వామిగానే ఉందని వ్యాఖ్యలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గుజరాత్ నమూనాకు కాలం చెల్లిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఓ జాతీయ ఛానల్ నిర్వహించిన కాన్క్లేవ్‌లో పాల్గొన్న ఆయన చాలా అంశాలపై స్పందించారు. అది టెస్ట్ మ్యాచ్ మోడల్ అని ఇప్పుడు తెలంగాణ మోడల్ 20-20 నమూనా అని వివరించారు. "తెలంగాణ నమూనాయే దేశానికి నమూనా. గుజరాత్ నమూనాలో ఏవిధమైన సంక్షేమం లేదు. ఏమైనా అభివృద్ధి ఉందనుకుంటే అది మోదీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేసిందే. మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత గుజరాత్ మార్కెటింగ్‌కు ఎవరైనా అంబాసిడర్ ఉన్నారా? లేరా? మోదీనే సొంతంగా గుజరాత్ కోసం పోరాడుతున్నారు. మోదీ ఈ దేశానికి ప్రధానమంత్రి.. ప్రధానమంత్రి దేశంలో ఏ మూలకైనా పెట్టుబడులు వస్తే వాటికి ఆయన మద్దతు ఇవ్వడం లేదు. ఎవరైనా దేశానికి పెట్టుబడులు పెట్టడానికి వస్తే గుజరాత్‌కు వెళ్లి పెట్టుబడులు పెట్టమని చెబుతున్నారు. ఇదేం పద్ధతి..?"

**- మాకు న్యూయార్క్, సియోల్, టోక్యోతో పోటీ**

తెలంగాణది అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనతో కూడిన నమూన అని రేవంత్ వివరించారు. అహ్మదాబాద్.. హైదరాబాద్‌లోని మౌలిక వసతులను పోల్చి చూడాలని మీడియాకు సూచించారు. "హైదరాబాద్‌తో పోటీ పడే ఔటర్ రింగు రోడ్డు, అంతర్జాతీయ విమానాశ్రయం అహ్మదాబాద్‌కు ఉన్నాయా? గుజరాత్‌లో ఫార్మా, ఐటీ పెట్టుబడులు ఉన్నాయా..? గుజరాత్‌లో ఏం ఉంది? నేను అహ్మదాబాద్, ముంబయి, బెంగళూర్, ఢిల్లీతో పోటీ పడడం లేదు. నేను న్యూయార్క్, సియోల్, టోక్యోతో పోటీపడాలనుకుంటున్నాం. మా తెలంగాణ నమూనాతో ఎవరూ పోటీ పడలేరు."

**అహ్మదాబాద్‌లో ఒక్కటైనా ఇలాంటిది చూపించండి**

మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేందుకు ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు రేవంత్. "30 వేల ఎకరాల్లో అద్భుతమైన నగరం నిర్మించే పని ప్రారంభించాం. అయిదేళ్ల తర్వాత వచ్చి చూడండి. ప్రపంచంలో అత్యుత్తమ నగరం నిర్మించబోతున్నాం. గుజరాత్, అహ్మదాబాద్‌లో అటువంటి నగరం

3లో..

## డీలిమిటేషన్ పై
# రాజుకుంటున్న నిప్పు

**- ఏడు రాష్ట్రాల సీఎంలకు స్టాలిన్ లేఖ**



**బెంగుళూరు (ప్రశ్న న్యూస్)** లోక్ సభ స్థానాల పునర్ విభజన (డీలిమిటేషన్) అంశం దక్షిణాది రాష్ట్రాల్లో కాక పుట్టిస్తోంది. డీలిమిటేషన్ జరిగితే దక్షిణ భారతదేశంలో లోక్ సభ సీట్ల సంఖ్య తగ్గుతుందని జనాభా ఎక్కువగా ఉండే ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల సంఖ్య పెరుగుతుందని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ డీలిమిటేషన్ కు ససేమిరా అంటున్నారు. తమిళనాడులో కొత్త జంటలు వీలైనంత త్వరగా పిల్లలు కనాలని ఆయన పిలుపునిచ్చారు. తద్వారా తమిళనాడు జనాభా పెరిగితే, డీలిమిటేషన్ లో లబ్ధి కలుగుతుందన్నది

2లో..

# తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ





2లో..

## సూసైడ్ నోట్ మాత్రమే సరిపోదు, ఆధారాలు అవసరం
**- సుప్రీంకోర్టు కీలక తీర్పు**



2లో..

## మల్టీప్లెక్స్‌ల్లో అయినా సరే
# టిక్కెట్ రేటు రూ. 200
**- కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం**



2లో..

## వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనలకు
# మంత్రివర్గం ఆమోదం

**- ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు**

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ
- పవన్, లోకేశ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు
- పంచాయతీ రాజ్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పలు అంశాలపై చర్చించిన ఏపీ కేబినెట్

2లో..

# ఇక మనకు బ్రహ్మరథమే

**- కేసీఆర్ భారీ ప్లాన్**

- ఎర్రవెల్లి ఫాం హౌస్ లో బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమావేశం
- ఏప్రిల్ 27కి బీఆర్ఎస్ పుట్టి 25 ఏళ్లు
- వరంగల్ లో లక్ష మందితో సభ నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గత కొంత కాలంగా స్తబ్దుగా ఉన్న మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇక ప్రజల్లోనే ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు కూడా ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కేసీఆర్ స్పష్టం చేశారు. శుక్రవారం ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌లో పార్టీ నేతలతో

2లో..

## రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో
# ఇదొక ఒక మైలురాయి

- టాటా పవర్ అనుబంధ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం
- నారా లోకేశ్ సమక్షంలో ఎంవోయూ
- రెన్యూవబుల్ ఇంధన లక్ష్యాల దిశగా ఇది కీలక ముందడుగు అన్న లోకేశ్




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ ప్రాజెక్టు రానుంది. ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు టాటా సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టాటా రెన్యువబుల్ ఎనర్జీ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా పునరుత్పాదక ఇంధన రంగంలో రూ.49 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. 7000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధనం ఉత్పత్తి లక్ష్యంగా సోలార్, విండ్, హైబ్రిడ్ ప్రాజెక్టులలో పెట్టబడులు పెట్టనున్నారు. అలాగే ఈ పెట్టుబడుల ద్వారా 7 లక్షల 50 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి. ఈ విషయాన్ని ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. "ఆంధ్రప్రదేశ్‌లో క్లీన్ ఎనర్జీ భవిష్యత్తుకు కీలక ముందడుగు. 49 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో 7000 మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి కోసం టాటా పవర్ సంస్థతో భాగస్వామ్యం కావటం ఆనందంగా ఉంది దీని ద్వారా 7.5 లక్షల ఉద్యోగాల సృష్టి జరుగుతుంది. అలాగే మన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది.

2లో..

## బిల్లులు మంజూరుకు
# కమీషన్లు అడుగుతున్నారు

**- భట్టి విక్రమార్క చాంబర్ ఎదుట కాంట్రాక్టర్ల ఆందోళన**



- ఉద్యోగుల జేఏసీతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశం
- తమ డిమాండ్లను భట్టి ముందుంచిన ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు
- రూ.8 వేల కోట్ల బకాయిలను క్రమపద్ధతిలో చెల్లిస్తామని భట్టి హామీ
- ఏప్రిల్ నుంచి నెలకు రూ.600 కోట్లు చెల్లిస్తామని వెల్లడి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సెక్రటేరియట్ లో కాంట్రాక్టర్లు కొంత మంది ఆందోళన చేయడం కలకలం రేపింది.

2లో..

## ఉచిత బస్సు అని చెప్పి, ఇప్పుడు కండిషన్ అప్లై అంటారా.?

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ ఇచ్చిన కూటమి
- జిల్లా స్థాయి వరకే పరిమితం అంటూ తాజాగా వెల్లడి
- ఇది మోసం చేయడమేనంటూ షర్మిల విమర్శలు
- రాష్ట్రస్థాయిలో ఉచిత ప్రయాణం కల్పించాలని డిమాండ్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో గత ఎన్నికల్లో గెలిచేందుకు కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన మహిళలకు ఉచిత

2లో..

## పెంచాల్సిన వేతనాలను
# తగ్గించడమేమిటి?

**- ఇది కాంగ్రెస్ ప్రభుత్వ మతిలేని చర్య అన్న బండి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పెంచాల్సిన వేతనాలను తగ్గించడమేమిటి ముఖ్యమంత్రి గారూ? అంటూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగులకు డీఏలు ఇవ్వడం లేదని, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచడం లేదని విమర్శించారు. డ్రైవర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు 25 శాతానికి పైగా వేతనాలు తగ్గించడం

2లో..

# ఆర్టీసీ ఉద్యోగులకు తీపి కబురు

**- 2.5 శాతం డీఏను ప్రకటించిన పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. ఆర్టీసీ యాజమాన్యంతో చర్చించి ఆర్టీసీ ఉద్యోగులకు 2.5 శాతం డీఏ ప్రకటిస్తున్నట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 2.5 శాతం డీఏ వల్ల ఆర్టీసీపై ప్రతి నెలా 3.6 కోట్ల భారం పడనుందని మంత్రి తెలిపారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తర్వాత ఇప్పటి వరకు రూ.150 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. దాదాపు 5 వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ప్రారంభం తర్వాత మహిళా ప్రయాణికుల సంఖ్య దాదాపు ప్రతి రోజూ 14 లక్షల మహిళలు అదనంగా

2లో..

# సూసైడ్ నోట్ మాత్రమే సరిపోదు, ఆధారాలు అవసరం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఆత్మహత్యకు ప్రేరేపించిన నేరంలో దోషిగా తేలిన వ్యక్తిని సుప్రీంకోర్టు నిర్దోషిగా విడుదల చేసింది. నిందితుడు మృతురాలిని అభ్యంతరకరమైన ఫొటోలు, వీడియోలతో బ్లాక్‌మెయిల్ చేశాడని, తద్వారా ఆమె ఆత్మహత్యకు పాల్పడేలా బలవంతం చేశాడని ఆరోపించారు. ఆత్మహత్యకు ప్రేరేపించారనే కేసును నిరూపించడానికి సూసైడ్ నోట్ మాత్రమే సరిపోదని, దానితో పాటు బలమైన ఆధారాలు అవసరమని కోర్టు పేర్కొంది. ఐపీసీ సెక్షన్ 306 కింద ఆత్మహత్యకు ప్రేరేపించడం నేరం అని నిరూపించాలంటే ఆత్మహత్యకు ప్రేరేపించాలనే స్పష్టమైన ఉద్దేశం ఉందని ప్రాసిక్యూషన్ నిరూపించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ విషయంలో కేసును నిరూపించాలంటే స్పష్టమైన ఆధారం ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. నిందితుడికి ఆత్మహత్యను ప్రేరేపించాలని స్పష్టమైన మానసిక ఉద్దేశం ఉండాలని.. ఆత్మహత్యకు పాల్పడేలా బలవంతం చేసే ప్రత్యక్ష చర్య లేకపోతే కేవలం వేధింపులు లేదా విభేదాలు సరిపోవని న్యాయస్థానం స్పష్టం చేసింది.

### - స్పష్టమైన ఆధారాలు ఉంటేనే సూసైడ్ లెటర్ చెల్లుబాటు..

ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి సూసైడ్ నోట్ వదిలివేస్తే దానికి ఇతర స్పష్టమైన ఆధారాలు మద్దతు ఇవ్వకపోతే అది శిక్ష విధించడానికి సరిపోదని సుప్రీంకోర్టు పేర్కొంది. సూసైడ్ నోట్ ప్రామాణికతను నిరూపించాలని కోర్టు వెల్లడించింది. దీని కోసం చేతిరాత నిపుణుడి సాక్ష్యం కూడా అవసరమని తెలిపింది. ఓ కేసులో ఆత్మహత్యకు ప్రేరేపించినట్లు ప్రత్యక్ష ఆధారాలు లేవని ఆరోపణలకు మద్దతు ఇవ్వడానికి ప్రాసిక్యూషన్ వద్ద కచ్చితమైన ఆధారాలు లేవని నిందితులు పేర్కొన్నారు.

### - నిర్దోషిగా ప్రకటించిన సుప్రీంకోర్టు

ఓ కేసులో గుజరాత్ హైకోర్టు అతన్ని దోషిగా నిర్ధారించింది. తాజాగా సుప్రీంకోర్టు అతన్ని నిర్దోషిగా ప్రకటించింది. ఓ వ్యక్తి ఆత్మహత్యకు తీవ్రంగా రెచ్చగొట్టినప్పుడు, ప్రేరేపించినప్పుడు లేదా బలవంతం చేసినప్పుడు మాత్రమే సూసైడ్ కు ప్రేరేపించినట్లుగా నిరూపించబడుతుందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసులో పటేల్ బాబూభాయ్ మనోహర్ దాస్, ఇతరులను సుప్రీంకోర్టు నిర్దోషులుగా విడుదల చేసింది. ఈ కేసు గుజరాత్ కు చెందినది. మే 14, 2009న గుజరాత్ లోని మెహ్సానాలో ఓ వ్యక్తి విషం తాగాడు. అనంతరం అతను ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు ఒక మహిళతో ఉన్న అభ్యంతరకరమైన ఫొటోలు తీశారని.. దీని ఆధారంగా కొంతమంది అతన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మృతుడి కుటుంబం ఆరోపించింది. మరణించిన వ్యక్తి తన మరణానికి ముందు రాసిన లేఖలో ఈ విషయాన్ని ప్రస్తావించాడు. ఆ సూసైడ్ లెటర్ ఆధారంగా పోలీసులు మొత్తం నలుగురిని నిందితులుగా నిర్ధారించారు. కింది కోర్టు నిందితులను దోషులుగా నిర్ధారించింది. గుజరాత్ హైకోర్టు 2013 డిసెంబర్ 17న ఆత్మహత్యకు ప్రేరేపించినందుకు నిందితులను దోషులుగా నిర్ధారించింది. కానీ సుప్రీంకోర్టు వారిని నిర్దోషులుగా విడుదల చేసింది.

# మల్టీప్లెక్స్‌ల్లో అయినా సరే టిక్కెట్ రేటు రూ. 200

బెంగళూర్ (ప్రశ్న న్యూస్) సినిమా టికెట్ రేట్లపై కర్ణాటక ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఏ సినిమా అయినా సరే టికెట్ ధర రూ.200 మించకూడదని ధర పరిమితిని విధించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ టిక్కెట్లపై ధర పరిమితి రూ.200 మించకూడదని ఆదేశాలు జారీ చేసింది. ఈ నిబంధన మల్టిప్లెక్స్‌లకు కూడా వర్తిస్తుందని స్పష్టం చేసింది. ప్రస్తుతం మల్టిప్లెక్స్‌లలో మినిమం మూడు వందలరూపాయల టిక్కెట్ ప్లస్ టాక్సులు, ఇతర చార్జీలు వసూలు చేస్తున్నారు.ఇటీవలి కాలంలో బెంగళూరు మల్టిప్లెక్స్ లు డిమాండ్ ను బట్టి టిక్కెట్ రేట్లను సవరిస్తూ వస్తున్నాయి. కొత్త సినిమా వస్తే టిక్కెట్ రేటును ఐదు వందల వరకూ చేస్తున్నాయి. అదే సమయంలో ప్రైమ్ టైమ్ షోలకు ఎక్కువ రేట్లు వసూలు చేస్తున్నాయి. కర్ణాటక వ్యాప్తంగా సింగిల్ థియేటర్లలోనూ రేట్లు ఎక్కువగానే ఉన్నాయి. కర్ణాటక ప్రభుత్వం హఠాత్తుగా కేవలం రెండు వందల రూపాయల వరకే టిక్కెట్ రేట్లను పరిమితం చేయడంతో కన్న చిత్ర పరిశ్రమకు.. అక్కడి ఎగ్జిబిటర్లకు గట్టి షాక్ అనుకోవచ్చు. అయితే చిత్ర పరిశ్రమపై ఆగ్రహంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని భావిస్తున్నారు. ఎందుకంటే ఇటీవల డిప్యూటీ సీఎం శివకుమార్ కన్నడ చిత్ర సీమపై బహిరంగంగానే విమర్శలు చేశారు. ప్రభుత్వం ప్రజల కోసం..రాష్ట్రం కోసం చేపడుతున్న కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ముందుకు రావడం లేదని విమర్శించారు. చిత్ర పరిశ్రమకు నట్లు, బోల్టులు బిగించాల్సిన సమయం వచ్చిందని కూడా అన్నారు. ఇటీవల 16వ బెంగళూరు అంతర్జాతీయ చలనచిత్రోత్సవం జరిగింది. ఈ చిత్రోత్సవానికి కన్నడ చిత్ర పరిశ్రమ, ముఖ్యంగా నటులు తక్కువ సంఖ్యలో హాజరయ్యారు. తనకు, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు, ముఖ్యంగా బెంగళూరు, పరిసర ప్రాంతాలకు తాగునీటిని అందించే లక్ష్యంతో చేపట్టిన మేకెదాతు ప్రాజెక్టుకు మద్దతు ఇవ్వకపోవడంపైనా ఆయన సినీ పరిశ్రమలపై మండిపడ్డారు. చలన చిత్రోత్సం ఏమీ సిద్ధరామయ్య లేదా డికె శివకుమార్ ప్రైవేట్ కార్యక్రమం కాదన్నారు. ఇది ఒక పరిశ్రమ కార్యక్రమం. నటులు, దర్శకులు, నిర్మాతలు హాజరు కాకపోతే, మరెవరు హాజరు అవుతారని అసహనం వ్యక్తం చేశారు. అప్పుడే ప్రభుత్వం మద్దతు , అనుమతులు ఇవ్వకపోతే, సినిమా నిర్మాణం జరగదు. ఎక్కడ నట్లు బిగించాలో కూడా తెలుసన్నారు. శివకుమార్ ఇలా అన్న కొద్ది రోజులకే రెండు వందల రూపాయల వరకే టిక్కెట్ ను ఖరారు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అదనపు షోలకూ అవకాశం లభించదని భావిస్తున్నారు. ప్రభుత్వాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సినీ తారల వల్లనే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని అదే సమయంలో ప్రభుత్వాలు కూడా సినీ పరిశ్రమ తమకు తగ్గి ఉండాలని భావించడం వల్లనే ప్రతీకార చర్యలు తీసుకుంటున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. కారణం ఏదైనా ఇప్పుడు బెంగళూరులో ఎ మల్టిప్లెక్స్ కు వెళ్లిన రెండు వందల రూపాయలే టిక్కెట్. సినీ లవర్స్ కు మాత్రం ఇది సంతోషకరమైన వార్తే.

# వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం

14 ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ, వైద్యారోగ్యశాఖకు సంబంధించిన ప్రతిపాదనలకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి డీపీవోల కేడర్ క్రమబద్ధీకరణకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. డీపీవోలు నేరుగా రిపోర్టు చేసేలా కేడర్‌లో మార్పులపై నిర్ణయం తీసుకుంది. అలాగే ప్రైవేటు వర్సిటీల చట్టసవరణ బిల్లుకు సంబంధించి ఉన్నత విద్యాశాఖ చేసిన ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. మరోవైపు సీఎం నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలో డిజిటల్ నెర్వ్ సెంటర్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే 372 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖపట్నం సీతంపేటలో ఎంఎస్ఎంఈ పార్క్‌కు ఉచితంగా భూమి కేటాయించాలని నిర్ణయించారు. రాజమండ్రిలో అగ్రికల్చర్ కాలేజీకి ఉచితంగా భూమి కేటాయించాలనే ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. అలాగే పాత రైల్వే హ్యావలాక్ బ్రిడ్జి అభివృద్ధికి 116 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. వీటితో పాటుగా లిక్కర్ షాపుల్లో సొండి కులాలకు నాలుగు షాపులు కేటాయించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు.

### - వాచ్‌మెన్ రంగన్న మరణం.. ఏపీ కేబినెట్‌లో చర్చ

మరోవైపు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం పూర్తి అయిన తర్వాత రాజకీయ అంశాలపై చంద్రబాబు మంత్రులతో చర్చించారు. ఈ సందర్భంగా వైఎస్ వివేకా హత్యకేసులో సాక్షి వాచ్‌మెన్ రంగన్న మృతిపై చర్చించారు. రంగన్న మృతి ముమ్మాటికీ అనుమానాస్పదమేనని ఈ సందర్భంగా చంద్రబాబు అభిప్రాయపడినట్లు తెలిసింది. అలాగే ఈ విషయం గురించి సుమారుగా గంటపాటు చర్చ జరిగింది. అలాగే వాచ్‌మెన్ రంగన్న మృతి వెనుక ఉన్న అనుమానాలను ఏపీ డీజీపీ మంత్రులకు వివరించారు. వైఎస్ వివేకా హత్య కేసులో ప్రధాన సాక్షిగా ఉన్న వాచ్ మెన్ రంగన్న ఇటీవల చనిపోయిన సంగతి తెలిసిందే. కడప రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వాచ్‌మెన్ రంగన్న చనిపోయారు.

# డీలిమిటేషన్ పై రాజుకుంటున్న నిప్పు

స్టాలిన్ ఆలోచన. ఈ క్రమంలో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. డీలిమిటేషన్ అంశంపై ఏడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సీఎం స్టాలిన్ లేఖ రాశారు. పార్లమెంటు నియోజకవర్గాల పునర్ విభజనకు వ్యతిరేకంగా తమతో కలిసి పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలకు లేఖ రాశారు. మార్చి 22న చెన్నైలో జరిగే సంయుక్త కార్యాచరణ సమావేశానికి ఆయా రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించారు. ఈ జాయింట్ యాక్షన్ సమావేశానికి రావాలంటూ ఏడు రాష్ట్రాల విపక్ష నేతలకు కూడా స్టాలిన్ ఆహ్వానం పలికారు. స్టాలిన్ నుంచి ఆహ్వానం అందుకున్న పార్టీల్లో వైసీపీ, బీఆర్ఎస్ కూడా ఉన్నాయి. కేవలం రాజకీయ సంస్థలుగా కాకుండా ప్రజల భవిష్యత్ రక్షకులుగా ఐక్యంగా నిలబడదామని పిలుపునిచ్చారు. డీలిమిటేషన్ అనేది సమాఖ్య వాదంపై కేంద్రం చేస్తున్న దాడి అని స్టాలిన్ స్పష్టం చేశారు. గతంలో ఎంతో కష్టపడి జనాభా నియంత్రణ చేపట్టిన రాష్ట్రాలకు పార్లమెంటులో హక్కులు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి జరుగుతున్న ఈ అన్యాయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని స్పష్టం చేశారు.

# తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ

**- బదిలీ అయినవారిలో అడిషనల్ డీజీ, ఐజీపీ, డీఐజీలు**

**- 14 మంది ఎస్పీలకు స్థానచలనం - ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు స్థానచలనం**

**హైదరాబాద్** (ప్రశ్న న్యూస్) తెలంగాణలో మరోసారి భారీగా ఐపీఎస్‌ల బదిలీలు చేపట్టింది రేవంత్ రెడ్డి సర్కార్. రాష్ట్ర వ్యాప్తంగా 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు శుక్రవారంప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీల్లో భాగంగా ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు స్థానచలనం పొందారు. అదనపు డీజీ(పర్సనల్)గా అనిల్ కుమార్, ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా అనిల్ కుమార్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది ప్రభుత్వం. కాగా ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధూశర్మను నియమించిన ప్రభుత్వం, ఉమెన్ సెఫ్టీ వింగ్ ఎస్పీగా డాక్టర్ చేతనను బదిలీ చేసింది. కాగా చేతన హైదరాబాద్‌కు చెందిన డాక్టర్. తాను ఎంబీబీఎస్ చేసి కొన్ని రోజులు వైద్య సేవలు అందించిన తర్వాత మళ్లీ సివిల్స్ రాసి ఐపీఎస్‌గా ఎంపికవటం గమనార్హం. ఇదిలా ఉంటే రామగుండం సీపీగా అంబర్ కిషోర్ ఝా, వరంగల్ సీపీగా సన్‌ప్రీత్ సింగ్, కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర, నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌గా సాయిచైతన్య, కరీంనగర్ సీపీగా గౌస్ ఆలం, ఆదిలాబాద్ ఎస్పీగా అఖిల్ మహజన్, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్, భువనగిరి డీసీపీగా అక్షాంక్ష్ యాదవ్, సంగారెడ్డి ఎస్పీగా పంకజ్ పరితోష్, సిరిసిల్ల ఎస్పీగా గీతే మహేష్ బాబా సాహెబ్, వరంగల్ డీసీపీగా అంకిత్ కుమార్, మంచిర్యాల డీసీపీగా భాస్కర్, పెద్దపల్లి డీసీపీగా కరుణాకర్, సెంట్రల్ జోన్ డీసీపీగా శిల్పవల్లి, సూర్యాపేట ఎస్పీగా నరసింహ, సీఐడీ ఐజీగా ఎం.శ్రీనివాసులు, సీఐడీ ఎస్పీగా పి.రవీందర్, ఎస్ఐబీ ఎస్పీగా వై. సాయిశేఖర్, అడిషనల్ డీజీపీ (పర్సనల్)గా అనిల్‌కుమార్‌ను ప్రభుత్వం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా గతంలోనూ భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేయగా రెగ్యూలర్ ట్రాన్స్‌పర్లలో భాగంగానే ఈసారి పోలీసుల అధికారులను ప్రభుత్వం బదిలీ చేసినట్టు తెలుస్తోంది. కాగా మొన్నటివరకు వార్తల్లో నిలిచిన సిరిసిల్లకు ఎస్పీగా గీతే మహేష్ బాబా సాహెబ్‌ను నియమించటం గమనార్హం. ఇక నక్సలైట్ ప్రభావిత జిల్లా అయిన ఆదిలాబాద్ ఎస్పీగా అఖిల్ మహజన్‌ను ప్రభుత్వం నియమించింది.

# ఇక మనకు బ్రహ్మారథమే

కేసీఆర్ చర్చలు జరిపారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ రజతోత్సవాలు, సంస్థాగ అంశాలు, బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, తదితర సంబంధిత అంశాలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు ప్రతిఫలించేలా బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు ఉండాలని పార్టీ నేతలకు స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు కంకణ బద్దులమై మరింతగా బీఆర్ఎస్ శ్రేణులకు కేసీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ సమాజ రాజకీయ అస్తిత్వ పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. బీఆర్ఎస్ తెలంగాణకు రక్షణ కవచమని చెప్పారు. పార్టీ రజతోత్సవ వేడుకలో తెలంగాణ సమాజమంతా భాగస్వాములేనని అన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్ ప్రాతినిథ్యం లేకపోవడంతో తెలంగాణ ప్రజాప్రయోజనాలను కేంద్రం, రాష్ట్రాలు దెబ్బతీస్తున్నాయని కేసీఆర్ వ్యాఖ్యానించారు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఖరిని తిప్పికొట్టాలని కేసీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అంసతృప్తి ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి ఏప్రిల్ 27వ తేదీకి 25ఏళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో వరంగల్ జిల్లాలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఇందుకోసం వరంగల్ సమీపంలో సువిశాలమైన అనువైన ప్రదేశాలను పరిశీలించి త్వరలో సభా వేదిక స్థలాన్ని ప్రకటిస్తామన్నారు. దశాబ్దాల పాటు పోరాటాలు నడిపి ఎన్నో త్యాగాలతో తెలంగాణను సాధించుకున్నామని, అనంతరం పదేండ్ల పాటు ఎంతో అప్రమత్తతో స్వరాష్ట్రంలో పాలనను దేశానికే ఆదర్శంగా నిలుపుకున్నామని, అంతటి గొప్ప ప్రగతిని సాధించిన తెలంగాణ సమాజం ఇవ్వాళ కష్టాల్లో వుందన్నారు. ఇటువంటి సందర్భంలో నిర్వహించుకుంటున్న రజతోత్సవ వేడుకలు, కేవలం బీఆర్ఎస్ పార్టీకే పరిమితం కాదని యావత్ తెలంగాణ సమాజానికి అందులో భాగస్వామ్యం వుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలు నిర్మించుకున్న రాజకీయ అస్థిత్వ పార్టీ. ఇది తెలంగాణ ప్రజల పార్టీ ప్రజలు బీఆర్ఎస్ ను తెలంగాణ పార్టీగా తమ సొంత ఇంటి పార్టీగా భావిస్తారు. ప్రజలు ఇవ్వాళ అనేక కష్టాల్లో వున్నారు. వారి రక్షణ బీఆర్ఎస్ పార్టీనే అని నమ్ముతున్నారు అని తెలిపారు. కాంగ్రెస్ ఆశపెట్టిన గ్యారెంటీలను వాగ్దానాలను నమ్మిన ప్రజలు ఇవ్వాళ రాష్ట్ర ప్రభుత్వ నిజ స్వరూపాన్ని తెలుసుకున్నారని, ఇక ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ కు బ్రహ్మరథం పట్టేందుకు సిద్ధంగా ఉన్నారని కేసీఆర్ అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ లో నిర్వహించే భారీ బహిరంగ సభకు లక్షలాదిగా ప్రజలు తరలివస్తారని సమావేశంలో ఆశాభావం వ్యక్తమైంది. కాగా బహిరంగ సభ సన్నాహక సమావేశాలను నియోజక వర్గాల వారీగా నిర్వహించాలని అందుకు త్వరలో కమిటీలను వేయనున్నట్టు కేసీఆర్ తెలిపారు. వరంగల్ బహిరంగ సభ అనంతరం పార్టీనీ గ్రామ స్థాయినుంచి రాష్ట్రస్థాయి వరకు సంస్థాగతంగా పటిష్ట పరిచి, ఆ దిశగా కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఆ తర్వాత నూతన కమిటీల బాధ్యులతో ప్రతినిధుల సభను ఏర్పాటు చేయనున్నట్టు కేసీఆర్ తెలిపారు. పార్టీలో యువత, మహిళా భాగస్వామ్యం పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంతో పాటు, దేశంలో నడుస్తున్న వర్తమాన రాజకీయ పరిస్థితులపై అందుకనుగుణంగా పార్టీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన వ్యూహాలు అమలుచేయాల్సిన రాజకీయ ఎత్తుగడలపై లోతైన చర్చ జరిగింది. గత ఒడిదుడుకులను అనుభవాలను పరిగణలోకి తీసుకుని వాటిని విశ్లేషిస్తూ, వర్తమానానికి అన్వయించుకుంటూ భవిష్యత్తుకు బాటలు వేసుకునే విధంగా కార్యాచరణను అమలుపరచాలని సమావేశంలో నిర్ణయించారు. కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వమున్నా కూడా, తెలంగాణ సమాజానికి మొదటినుంచి అవి వ్యతిరేకంగానే పని చేస్తున్నాయని సమావేశంలో ఆవేదన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పార్టీని పటిష్టం చేసుకొని దేశ రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాల పట్ల నిత్యం అప్రమత్తతతో వుండాలని సమావేశం భావించింది. తెలంగాణ ఇంటి పార్టీ ప్రాతినిథ్యం పార్లమెంటులో లేకపోవడం వలన తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లుతుందని అంశంపై చర్చ జరిగింది. ఇదే విషయాన్ని ప్రజలకు మరింతగా అర్థం చేయించి పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు ప్రాతినిథ్యం వుండి రాష్ట్ర హక్కులను కాపాడుకునే దిశగా ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. కాగా, పలు అంశాలపై చర్చ సందర్భంగా అధినేత కేసీఆర్ అందరి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో పాల్గొన్న నేతలు వారి వారి అభిప్రాయాలను అధినేత ముందుంచారు. దాదాపు ఎనిమిది గంటల పాటు సాగిన సుధీర్ఘ చర్చలో తెలంగాణ ప్రజల ప్రయోజనాలను దెబ్బతీస్తున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల వైఖరులను తిప్పి కొడుతూ తెలంగాణ సమాజ ఆకాంక్షలకు అనుగుణంగా భారీ బహిరంగ సభను నిర్వహించాలని కేసీఆర్ అధ్యక్షతన సాగిన సమావేశం నిర్ణయించింది.

# బిల్లులు మంజూరుకు కమీషన్లు అడుగుతున్నారు

ఆర్థిక మంత్రిగా కూడా విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చాంబర్ ముందు వీరు ధర్నాకు దిగారు. వివిధ జిల్లాల నుంచి దాదాపుగా రెండు వందల మంది కాంట్రాక్టర్లు సచివాలయానికి వచ్చారు. ఆర్థిక మంత్రిని కలిసేందుకు వచ్చామని చెప్పి ఆయన చాంబర్ వద్దకు వెళ్లారు. అయితే భట్టి విక్రమార్క అప్పటికే వెళ్లిపోయారు. దాంతో ఎస్పీఎఫ్ సెక్యూరిటీ సిబ్బంది వెళ్లిపోవాలని సూచించారు. కానీ వారు వెళ్లకుండా ఆందోళనకు దిగారు. బిల్లులు క్లియర్ కావాలంటే కనీసం 20 శాతం కమిషన్ అడుగుతున్నట్లు వారిలో కొంత మంది ఆరోపించారు.

### - బీఆర్ఎస్ హయాంలో పనులు చేసిన కాంట్రాక్టర్లు

భారత రాష్ట్ర సమితి హయాంలో కాంట్రాక్టర్లు పనులు చేశారు. అయితే బిల్లులు చెల్లించలేదు. అప్పటి నుంచి బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్టుగా వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు. మూడేళ్లుగా తమ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వడ్డీలు కట్టుకోలేకపోతున్నామని వారంటున్నారు. ఎప్పుడు ప్రభుత్వాన్ని సంప్రదించినా నిధులులేవంటున్నారని కానీ బడా కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చేందుకు డబ్బులు కానీ తమకు ఇవ్వడానికి లేవా అని అడుగుతున్నారు.

### - కమిషన్ల ఆరోపణల వెనుక కుట్ర ఉందని అనుమానిస్తున్న కాంగ్రెస్ నేతలు

అయితే కాంట్రాక్టర్లు అందరూ ప్రణాళిక ప్రకారం దుష్ప్రచారం చేయడానికి ఇలా అన్ని జిల్లాల నుంచి వచ్చారని వారంతా బీఆర్ఎస్ సానుభూతి పరులని కాంగ్రెస్ పార్టీ వర్గాలంటున్నాయి. కొద్ది రోజులుగా మల్లు భట్టి విక్రమార్కపై సోషల్ మీడియాలో పర్సంటేజీల పేరుతో ప్రచారం చేస్తున్నారని ఈ విషయంలో మరింత ప్రణాళికా బద్దంగా ప్రచారం చేయడానికే కాంట్రాక్టర్ల పేరుతో కొంత మందిని సెక్రటేరియట్ కు పంపారని అంటున్నారు. వీరి ఆందోళనకు భయపడి మల్లు భట్టి విక్రమార్క వెళ్లిపోయినట్లుగా చెబుతున్నారని నిజానికి ఆయన ఉదయం సెక్రటేరియట్ కు వచ్చిన కాసేపటికే వెళ్లిపోయారని అంటున్నారు. చాంబర్ లో లేరని తెలిసి కూడా రావడం వెనుక కుట్ర ఉందని కాంగ్రెస్ పార్టీ అనుమానిస్తోంది.

### - కాంట్రాక్టర్ల బ్యాక్ గ్రౌండ్ ఆరా తీస్తున్న ప్రభుత్వం

ప్రభుత్వ వర్గాలు కూడా వచ్చిన కాంట్రాక్టర్లు ఎవరు.? వారు లోపలికి ఎలా వచ్చారు.? వారిలో నిజంగా ఎంత మంది కాంట్రాక్టర్లు ఉన్నారో ఆరా తీస్తున్నట్లుగా తెలుస్తోంది. సోషల్ మీడియా, మీడియాల్లో ప్రచారం కోసం ఇలాంటి పనులు చేస్తున్నారని అంటున్నారు. తప్పుడు బిల్లులు పెట్టి అవినీతికి పాల్పడిన వారి బిల్లులు మాత్రమే పెండింగ్ లో ఉంటాయని వారు తమ బిల్లలు చెల్లించేలా ఒత్తిడి చేసేందుకు ఇలాంటి ఆందోళనలతో బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడుతున్నారని అనుమానిస్తున్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు తీపి కబురు

ప్రయాణం చేస్తున్నారని తెలిసింది. దీని వల్ల ఆర్టీసీ ఉద్యోగులపై పని ఒత్తిడి పెరిగినా వారు నిరంతరం శ్రమిస్తున్నారని మంత్రి అభినందించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచన మేరకు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వివిధ పథకాలు ఇప్పటికే అమలులోకి తీసుకువచ్చింది. ఆ లక్ష్యంతోనే శనివారం నుంచి ఇందిరా మహిళా శక్తి బస్సులు ప్రారంభం కానున్నాయి. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటి సారి మహిళా సంఘాల చేత ఆర్టీసీ బస్సులు అద్దె ప్రాతిపదికన పెట్టి బస్సులకు యజమానులను చేస్తూ మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. నేడు మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా మొత్తం 600 బస్సులు మహిళా సమైక సంఘాల ద్వారా ఆర్టీసీతో అద్దె ప్రాతిపదికన ఒప్పందం జరగగా.. రేపు మొదటి దశలో 150 బస్సులను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క లాంఛనంగా ప్రారంభించనున్నారు. రెండో దశలో మరో 450 బస్సులను అద్దె ప్రాతిపదికన మహిళా సమైక్య సంఘాలు ఆర్టీసీతో ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఇందిరా మహిళా శక్తి బస్సులు మొదటి దశలో 150 మండలాల్లో ప్రతి మండలానికి ఒక మండల మహిళా సమైక్య సంఘం ద్వారా ఒక బస్సు రేపు ప్రారంభం కానుంది. ఈ పైలెట్ ప్రాజెక్టు పాత ఉమ్మడి జిల్లాలైన వరంగల్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్ నగర్ జిల్లాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి మహిళా సంఘాలను భాగస్వామ్యం చేసారు.

# ఉచిత బస్సు అని చెప్పి, ఇప్పుడు కండిషన్ అప్లై అంటారా.?

ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని జిల్లాలకే పరిమితం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్న వార్తలు వచ్చాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ పథకంలో భాగంగా జిల్లాల్లో ప్రయాణం మాత్రమే ఉచితంగా కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందన్న ప్రచారం జరుగుతోంది. దీనిపై పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల ఫైర్ అయ్యారు. ఏరు దాటేంత వరకు ఓడ మల్లన్నా, దాటాక బోడి మల్లన్నలా కూటమి ప్రభుత్వ తీరు ఉందని షర్మిల ఆరోపించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీ, ఫ్రీ అంటూ ఎన్నికల్లో ఊదరగొట్టి, ఓట్లు వేయించుకొని, ఇప్పుడు కండీషన్ అప్లై అనడం దారుణమన్నారు. జిల్లా స్థాయి వరకే పథకాన్ని పరిమితం చేస్తామని చెప్పడం మోసమే అన్నారు. చేయాలన్న చిత్తశుద్ధి లేక చెప్పే సాకులు అని షర్మిల మండిపడ్డారు. ఆదిలోనే యూటర్న్ తీసుకోవడం అంటే ఇదే మరి అన్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 9 నెలలు దాటినా ఉచిత ప్రయాణం కల్పించకుండా మహిళలను మోసం చేశారని, కమిటీల పేరుతో కాలయాపన చేశారని గుర్తుచేశారు. రాష్ట్రాల పర్యటన పేరుతో విహార యాత్రలు చేశారని, పథకం అమలుకు ముందే ఇన్ని నిబంధనలు పెట్టే ఈ ప్రభుత్వం రేపు అమల్లోకి తెచ్చే సరికి నియోజక వర్గం, మండల స్థాయి వరకే ఫ్రీ అంటారేమో అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మహిళలకు రాష్ట్రమంతా ఉచిత ప్రయాణమే అన్నారు. పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఎక్కడినుంచి ఎక్కడికైనా అంతా ఉచితమే అని గుర్తుచేశారు. ఆధార్ కార్డు చూపిస్తే చాలు ఎంతదూరమైనా జీరో టికెట్ అన్నారు. ఇలాంటి మంచి పథకాన్ని, అతి తక్కువ ఖర్చుతో మహిళలకు మేలు జరిగే హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వానికి ఇంకా మనసు రావడం లేదన్నారు. నెలకు రూ.350 కోట్లు మహిళల కోసం ఆర్టీసికి ఇవ్వడానికి ధైర్యం చాలడం లేదన్నారు. మహిళలకు భద్రత కల్పించే విషయంలో కూడా లాభనష్టాలు చూడాలా ? అని షర్మిల ప్రశ్నించారు. ఇదేనా కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న మహిళా సాధికారిత అన్నారు. తక్షణం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలని..రాష్ట్రం అంతా ఉచిత ప్రయాణం సౌకర్యం ఉండాలని రాష్ట్రంలోని మహిళల పక్షాన కూటమి ప్రభుత్వాన్ని షర్మిల డిమాండ్ చేశారు.

# రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో ఇదొక ఒక మైలురాయి

సాధనలో ఉపయోగపడుతుంది. ఆంధ్రప్రదేశ్‌పై నమ్మకంతో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన టాటా సంస్థకు ధన్యవాదాలు” అంటూ నారా లోకేష్ ట్వీట్ చేశారు. మరోవైపు పునరుత్పాదక ఇంధన రంగంలో వచ్చే అయిదేళ్లలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఆ మేరకు క్లీన్ ఎనర్జీ పాలసీని తీసుకువచ్చింది. అలాగే అనకాపల్లి జిల్లాలో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. లక్షా 85 వేల కోట్ల పెట్టుబడితో అచ్యుతాపురం మండలం పూడిమడకలో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. 1,200 ఎకరాల్లో ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ ప్రాజెక్టుకు ఇప్పటికే శంకుస్థాపన జరిగింది. 2030 నాటికి ఏటా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తే లక్ష్యంగా ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటు చేస్తున్నారు, అలాగే ఇటీవలే ఏపీలో తొలి గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. తిరుపతిలో రూ.1000 కోట్ల పెట్టుబడితో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ ఈ ప్లాంట్ ఏర్పాటు చేసింది.

# పెంచాల్సిన వేతనాలను తగ్గించడమేమిటి?

దుర్మార్గమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మతిలేని చర్యలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలను నాలుగేళ్లుగా ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పినా తీరు మారదా? అని ప్రశ్నించారు. ఔట్ సోర్సింగ్ సిబ్బందికి తక్షణమే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

## విద్యారంగానికి 30 శాతం

# నిధులు కెటాయించాలి

**హైదరాబాద్** మార్చ్ 12 న జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని విద్యార్థి సేన అధ్యక్షుడు శివప్రసాద్ డిమాండ్ చేశారు.

ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద విద్యార్థి సేన ఆధ్వర్యంలో పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల పోరాటాల ద్వారా ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం నిర్లక్ష్యానికి గురవుతుంది అన్నారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించమని విద్యావేత్తలు మేధావులు, సంపన్న వర్గాలు విద్యార్థి సంఘాలు ఎన్నిసార్లు ధర్నాలు రాస్తారోకోలు చేసినా కూడా ఈ ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదన్నారు.

అవసరం లేని సంక్షేమ పథకాలకు నిధులు కేటాయిస్తున్నారని మండిపడ్డారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తో పాటు తెలంగాణలోని అన్ని యూనివర్సిటీలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా విద్యారంగానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి విద్యారంగాన్ని మెరుగుపరచాల్సిన అవసరం ప్రభుత్వం పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన నాయకులు పాల్గొన్నారు.

# కాపులను తొక్కాలని చూస్తున్నారు

**తిరుపతి** జనసేననేత కిరణ్ రాయల్ తాజాగా మీడియాతో కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు లక్ష్మీ రెడ్డికి కేవలం ఆర్థిక లావాదేవీలు మాత్రమే ఉన్నాయని.. ఈ కేసులో క్లీన్ చిట్ రావడంతో మళ్లీ నేషనల్ హైవేలా దూసుకెళ్తానని తేల్చి చెప్పారు. తిరుపతిలో కాపులను రాజకీయంగా తొక్కాలని చూస్తున్నారని.. తాను ఏ తప్పు చేయలేదని తమ అధినేత పవన్ కళ్యాణ్‌కు తెలిసి విచారణ చేయమన్నారని తెలిపారు. తనపై చేసిన కుట్రలను ఆధారాలతో సహా పవన్ కళ్యాణ్ ముందు ఉంచుతానని స్పష్టం చేశారు. తాను ఏ తప్పు చేయలేదని.. తనతో పాటు ఉన్నవాళ్లే తనను నమ్మలేదని పేర్కొన్నారు. తాను మంచోడిని కాబట్టే నిలబడ్డానని.. తన స్థానంలో వేరే వాళ్లు ఉంటే ఆత్మహత్య చేసుకుని ఉండేవారని తెలిపారు. వైసీపీలో రాసలీలల రాజాలు చాలామందే ఉన్నారని.. వారు నిజాయితీ పరులా అని కిరణ్ రాయల్ ప్రశ్నించారు.

# భర్తతో విభేదాలు లేవు

## - సింగర్ కల్పన

**హైదరాబాద్** కుటుంబంతో అన్యోన్యంగా ఉన్నానని భర్తతో ఎలాంటి మనస్పర్థలు లేవని గాయని కల్పన వెల్లడించింది. దయచేసి ప్రజలు తప్పుడు సమాచారాన్ని నమ్మొద్దని కోరింది. వృత్తిపరంగా ఒత్తిడి అధికమవ్వడంతోనే....కొన్నాళ్లుగా సరిగా నిద్రపట్టడం లేదని తెలిపింది. తన భర్త, కుమార్తెతో సంతోషంగా జీవిస్తున్నట్లు పేర్కొంది. 45 ఏళ్ల వయసులోనూ ఖఊఆ, లా చేస్తున్నట్లు చెప్పింది. సినీ గాయకులతో పాటు తన ఆరోగ్యం గురించి ఆరా తీసిన అందరికీ ధన్యవాదాలు చెబుతూనే... త్వరలో పాటలతో అభిమానులను అలరిస్తానని వెల్లడించింది.

## నామినేషన్ దాఖలు చేసిన నాగబాబు

**అమరావతి** ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా జనసేన ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. రిటర్నింగ్ అధికారిణి వనితారాణికి నాగబాబు నామినేషన్ పత్రాలు సమర్పించారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం**




**మంథని** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని మగవారితో సమానంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలని మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కె .కృష్ణ అన్నారు. మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యుఏసి మరియు కళాశాల మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ముందస్తుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కె .కృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రతి స్త్రీ తమకంటూ ఆర్థిక స్వాతంత్రాన్ని కలిగి ఉండాలని తెలియజేశారు. చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్ మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే అనేక సాహసాలు, విజయాలు సాధించగలరని అందుకు ఉదాహరణగా బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడిన ఝాన్సీ లక్ష్మీబాయి, కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించిన రాణి రుద్రమదేవిని ఆదర్శంగా తీసుకోవాలని మానసిక దుర్బలత్వాన్ని విడనాడాలని సూచించారు. కళాశాల మహిళా సాధికారత విభాగం కన్వీనర్ శ్రీమతి మానస మాట్లాడుతూ మహిళలు నాటి నుంచి నేటి వరకు ఇంటా బయట వివక్షతను ఎదుర్కొంటున్నారని దీనిని అధిగమించడానికి ప్రతి ఒక్క స్త్రీ ధైర్యంగా ముందుకు సాగాలని విద్య, ఉద్యోగాల్లో, కుటుంబ బాధ్యతల్లో సమన్వయం చేసుకుంటూ ఆధునిక యుగంలో స్త్రీలు అనేక విజయాలు సాధిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమమును ఉద్దేశించి ఫర్జానా, సహజ, శ్వేత బిందు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం , రజిత, బోధనేతర సిబ్బంది అశోక్, శ్రీనివాస్, రాజు, సురేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అందరికీ అక్క

**అడవిలో నైనా అసెంబ్లీలోనైనా**

**ఆడపులియే**

**ఆడవి నుంచి అసెంబ్లీ వరకు**

**ఆమె జీవితమే ఆదర్శం**

**స్త్రీ జాతికదే గర్వకారణం**

**రాజకీయాల్లో ఆమె ఓ సంచలనం**

మనిషి చేసేది మంచైతే దైవం ఎప్పుడూ అండగా ఉంటాడనే వాఖ్యం ఆమె జీవితంలో నిజమైంది. ప్రజాసేవే లక్ష్యంగా తనను తాను మార్చుకుని, అందరికీ అక్కైంది. ఆమె వెన్నెల్లో గోరుముద్దలు తిన లేదు. కష్టాల్లో కన్నీటిని తిన్నది. పూల పాన్పుపై కునుకు తీయ్యలేదు. నేలమ్మ తల్లి ఒడిలో నిద్దరపోయింది. కష్టాలు కన్నీళ్లు ఆమెకి తోబుట్టువులే.. గడు పేదరికంలో పుట్టి నాటి కాలానికి బిన్నంగా నేడు తన కాలాన్ని గడుపుతున్న సాధాసీదా మనిషిగానే ఉంటూ అప్పుడూ ఇప్పుడూ ఎప్పుడూ తను ప్రజలకు అక్కగా ఉంటున్నారు. ఆమె ఎవరో కాదు ధనసరి అనసూయా. ధనసరి అనసూయ.. ఇదేంటీ అందరికీ తెలిసిన వ్యక్తి అంటూ కొత్తపేరు చెబుతుంది అనుకుంటున్నారా. లేదండి పాతపేరే కాకపోతే ధనసరి అనసుయగా తాను కొంతమందికే తెలుసు కానీ సీతక్కగా ఆమె అందరికీ సుపరిచితమే. తెలుగు రాష్ట్రాల్లో సీతక్క అంటే తెలియని వారు ఉండరు. అవునూ నేడు మహిళా దినోత్సవం సందర్భంగా ఓ మహిళా శక్తి గురించి మనం మాట్లాడుకుందాం. ఆ శక్తియే సీతక్కా. ఈమె 1971 జూలై 9న సమయ్య, సమ్మక్క దంపతులకు రెండో సంతానంగా జన్మించింది.

**ఉద్యమం నుంచి జనజీవన స్రవంతి లోకి..**

10వ తరగతి చదుతున్న రోజుల్లోనే సీతక్కకు ప్రజా సమస్యలపై స్పందించే, ప్రశ్నించే గుణం ఉండేది. ప్రజాలపై జరుగుతున్న అన్యాయాలకు తను ప్రజా గొంతుక కావాలని కోరుకునేది. సీతక్క చిన్నతనం నుంచి పోరాట అలవాట్లు కలిగి ఉండడంతో పోరాటం వైపుకు తన జీవితాన్ని మలుచుకుంది. 10వ తరగతి చదుతున్న రోజుల్లోనే 1988లో నక్సల్స్ పార్టీలో చేరింది.



జననాట్య మండలి ద్వారా గద్దర్, విమలక్క లాంటి వారితో కలిసి గ్రామా ప్రజలను చైతన్యవంతులను చేసేది. వీరు రాజ్య హింసను కళ్ళకు కట్టే విధంగా నాటకాల ద్వారా ప్రజలకు తెలియ జెప్పేవారు. ఆ సమయంలోనే సీతక్క తను శ్రీరాముల్ని ప్రేమించి, పెళ్ళి చేసుకున్నారు. కానీ తరువాత విడిపోయారు. ఫూలన్ దేవి రచనలతో ప్రేరణ పొంది ఉద్యమంలో అడిగుపెట్టిన సీతక్కకు నిరాశే ఏదురైంది. ఎద్దైతే కావాలని తను పోరాటంలో చేరిందో అక్కడ తాను కొరుకున్నది దోరకకపోవడంతో నిరాశకు గుర్రైంది. ఇటువంటి సమయంలోనే నక్సల్స్ జనజీవన స్రవంతిలో కలిసి పోవాలని నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఇచ్చిన పిలుపు మెరకు సీతక్క పోలీసులకు లొంగిపోయింది. అప్పటికే సీతక్కకు ఒక కొడుకు ఉన్నాడు. ఆమె చాలా సంవత్సరాలు అజ్ఞాతంలో గడిపారు. జనశక్తి సాయుధ పోరాటంలో మహిళా నక్సలైట్‌గా, దళం లీడర్‌గా ప్రధాన భూమిక వహించారు. జన జీవన స్రవంతిలో కలిశాక ఆమె మళ్లి చదువుపై మక్కువ పెంచుకుని 2001లో హైదరాబాద్లో న్యాయవాది విద్యను అభ్యసించారు.

**అడవి నుంచి అసెంబ్లీ వరకు**

న్యాయవాది విద్యను అభ్యసించే సమయంలోనే సీతక్కకు ప్రజా విధానం, పాలనపై ఆసక్తి పెంచుకున్నారు. అనంతరం సామాజిక సేవలో చురుగ్గా ఉంటూ స్థానికంగా జనం మెచ్చిన నాయకురాలిగా పేరు సంపాదింకోవడంతో చంద్రబాబు ఆమెకు టికెట్ ఇచ్చారు. దీంతో సీతక్క రాజకీయ రంగప్రవేశం టీడీపీ పార్టీ నుంచి ప్రారంభమైంది. 2004లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ములుగు నియోజకవర్గం నుంచి టిడిపి తరఫున పోటీ చేసి, కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య చేతిలో ఓటమి పాలయ్యారు. 2009 ఎన్నికల్లో మహాకూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపు నుంచి పోటీ చేసి వీరయ్యపై గెలిచారు.




2014లోమూడోసారి టిడిపి అభ్యర్థినిగా బరిలో నిలిచి అజ్మీరా చందూలాల్ చేతిలో ఓడిపోయారు. తర్వాత టిడిపికి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018, 2023లో కాంగ్రెస్ పార్టీ నుంచి వరుసగా రెండు సార్లు విజయం సాధించారు. అలా అడవి నుంచి అసెంబ్లీ వరకు సీతక్క ప్రయాణం సాగింది. ప్రస్తుతం ఆమె మంత్రిగా ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నారు.
అడవుల ? నుంచి అమాత్య పదవినలంకరించి అసెంబ్లీకి చేరిన సీతక్క "గన్‌తో ఉన్నా, గన్‌మెన్‌తో ఉన్నా బలహీనవర్గాల కోసమే, వారి కూడు, గూడు, గుడ్డ కోసమే." అంటూ గతంలో నక్సల్స్ గా ఉన్నప్పుడు తాను తుపాకీ చేతపట్టుకుని దిగిన ఫోటోను ట్వీట్టర్లో పోస్టు చేస్తూ.. తనకు ప్రజలపై ఉన్న మమకారాన్ని పంచుకున్నారు. తను ఏ స్థాయిలో ఉన్నా ప్రజా సేవకే అంకితమని నిరంతరం చెబుతుంటారు.

ఎన్నో కష్టాలు ఆట్లు పోట్లు తన జీవితంలో చవి చూసింది. కడు పేదింటిలో పుట్టి.. ప్రజా సమస్యలకై పోరాటంలో చేరి ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపి, కూడు గూడ్డ కోసం శ్రమించి తన జీవితాన్నే కాదు తనలాంటి వారి జీవితాలను బాగు పరచాలని నిరంతరం శ్రమిస్తూన్నారు. నాటి నుంచి నేటి వరకు బడుగు బలహీన వర్గాలకు తన జీవితాన్ని అంకితం చేసి.. అందరికీ అక్కయ్యారు. అడవిలో నైనా అసెంబ్లీలోనైనా ఆడపిల్ల పులినే అని నిరూపించిన సీతక్క జీవితం ఎందరో అభాగ్యులకు,అనాథలకు, మహిళలకు ఆదర్శం.

# దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం

# తీర్చుకోవడానికే... డీలిమిటేషన్

ఎక్కడ్కైనా ఉందా.? కోవిడ్ సమయంలో ఔషధాలు ఎక్కడ తయారయ్యాయి. మూడో వంతు ఔషధాలు మేం సరఫరా చేశాం. భారతదేశంలోని 35 శాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లో ఉత్పత్తి అవుతున్నాయి. ఐటీ గురించి మేం ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అహ్మదాబాద్‌లో ఐటీ ఏం ఉంది. అహ్మదాబాద్ ఐటీ, హైదరాబాద్ ఐటీ ఎగుమతులు చూడండి." అని సవాల్ చేశారు.

### చార్మినార్, గోల్కొండ కోట చంద్రబాబు కట్టారా?

హైదరాబాద్ అభివృద్ధి ఇప్పటి కాదన్నారు రేవంత్ రెడ్డి. కులీ కుతుబ్ షాహీ నుంచి ప్రారంభమ్కైందని వివరించారు. "కులీ కుతుబ్ షా తర్వాత నిజాం సర్కార్, తర్వాత బ్రిటిష్ ప్రభుత్వం, స్వాతంత్ర్యం తర్వాత మర్రి చెన్నారెడ్డి, చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి.. అలా ఆ తర్వాత ఇప్పుడు నేను ఉన్నా 450 ఏళ్లకుపైగా చరిత్ర తెలంగాణ, హైదరాబాద్‌కు ఉంది. చార్మినార్, గోల్కొండ కోట చంద్రబాబు కట్టారా? సికింద్రాబాద్ కంటోన్మెంట్ రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రావు కట్టారా.? హైదరాబాద్‌లో ప్రముఖ కట్టడాలన్నీ 450 ఏళ్ల నుంచే ప్రారంభమయ్యాయి. ప్రభుత్వాలు మారినా ముఖ్యమంత్రులు మారినా అభివృద్ధి కొనసాగింది. మీరు హైదరాబాద్ రండి ప్రపంచంలోనే అత్యుత్తమ్కైన గాజులు, ముత్యాలు చార్మినార్ వద్ద దొరుకుతాయి. ఇప్పుడు డాలర్ల మార్పిడి చేస్తున్నాం. 400 ఏళ్ల క్రితమే అక్కడ నగదు మార్పిడి ఉంది. ప్రపంచంలోని ఎక్కడ నగదు (నోట్) తీసుకువచ్చినా అక్కడ మార్చుకోవచ్చు." అని అన్నారు.

### విదేశాలకు గిఫ్ట్ ఇచ్చారు

అందుకే ఎవరిపై పక్షపాతం చూపొద్దు అని మోదీకి రేవంత్ రెడ్డి సూచించారు. "మోదీ గిఫ్ట్ సిటీ తీసుకెళ్లారు. ఎవరైనా విదేశీయుడు గిఫ్ట్ సిటీలో పెట్టుబడులు పెడితే లాభాలు వాళ్ల దేశానికి తీసుకెళ్లే అవకాశం ఇచ్చారు. భారతదేశంలో ఇతర రాష్ట్రాలకు ఎందుకు ఆ అవకాశం ఇవ్వలేదు." అని ప్రశ్నించారు.

### హైదరాబాద్‌కు ఎందుకు ఇవ్వడం లేదు

"మోదీ ఈ దేశానికి ప్రధానమంత్రి అలాంటప్పుడు గిఫ్ట్ సిటీకి ఎందుకు ప్రత్యేక రాయితీలు ఇచ్చారు. నేను ఈ మీడియా ద్వారా మోదీ, బీజేపీని సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్న మీరు గిఫ్ట్ సిటీలో పెట్టుబడులు పెట్టేవారికి ఎన్నో ప్రత్యేక అవకాశాలు, రాయితీలు ఇచ్చారు నిబంధనలు అతిక్రమించి గిఫ్ట్ సిటీలో ప్రయోజనాలు కల్పిస్తున్నారు. హైదరాబాద్‌కు ఎందుకు ఇవ్వరు. గిఫ్ట్ సిటీలో యూనివర్సిటీ, పరిశ్రమ ఏ పెట్టుబడి వచ్చినా లాభాలు ఆయా దేశాలకు తీసుకెళ్లే అవకాశం ఇచ్చారు. హైదరాబాద్‌కు ఆ అవకాశం ఎందుకు ఇవ్వడం లేదు" అని నిలదీశారు.

### మోదీతో వ్యక్తిగత విభేదాలు లేవు

మోదీతో తనకు ఎలాంటి వ్యక్తిగతంగా విభేదాలు లేవని రేవంత్ స్పష్టం చేశారు. మోదీ విధానాలతో విభేదిస్తున్నానని అన్నారు. "మోదీ దేశానికి ప్రధానమంత్రి ఆయనకు గౌరవం ఇవ్వాలి. ఆయనను కలిసి మా రాష్ట్రానికి కావల్సినవి అడగడం నా హక్కు, బాధ్యత ప్రజలు నాపై నమ్మకం ఉంచి ఎన్నికల్లో గెలిపించి ముఖ్యమంత్రి చేశారు. అందుకే ఆయనతో కలిసినట్టు చెప్పుకొచ్చారు."
మోదీతో సన్నిహితంగా ఉండటం కాంగ్రెస్ పార్టీకి నచ్చడం లేదనే పుకార్లపై రేవంత్ సూటిగా రియాక్ట్ అయ్యారు." పార్టీ వేరు ప్రభుత్వం వేరు ప్రభుత్వాలు కలిపి పని చేస్తాయి. ముఖ్యమంత్రిగా నేను ప్రధానమంత్రిని గౌరవిస్తా. నేను పార్టీ వేదికపై పార్టీ విషయాలు మాట్లాడతా. స్కిల్ యూనిర్సిటీకి గౌతం అదానీ రూ.వంద కోట్లు ఆఫర్ తిరస్కరించడం వెనకు ఎవరూ లేరు. దీన్ని పార్టీ వ్యతిరేకించలేదు. మా ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకించాయి. ప్రజలకు కోసం రూ. 100 కోట్లను తేవాలనుకున్నా. బీజేపీ అదానీ నుంచి తీసుకున్న బాండ్లను ఎందుకు వెనక్కి ఇవ్వలేదు. నేను వెనక్కి ఇచ్చా. నేను ఎటువంటి అపవాదు ఎదుర్కొదల్చుకోలేదు' అని వివరించారు.

### ఇంతలా అప్పులు ఉన్నాయని తెలియదు

తెలంగాణలో హామీలపై అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పిన రేవంత్ రెడ్డి " కేసీఆర్ సృష్టించిన భావనలో అంతా ఉన్నారు. తెలంగాణ అప్పులు రూ. 3.50 లక్షల కోట్లు కాదు. రూ.7 లక్షల కోట్లు. 2014లో మేం తెలంగాణ ఏర్పాటు చేసినప్పుడు రాష్ట్రానికి ఉన్న అప్పులు రూ.69 వేల కోట్లు. కేసీఆర్ పదేళ్ల కాలంలోనే రూ.6 లక్షల కోట్లకుపైగా అప్పులు చేసి వెళ్లారు. మా రాష్ట్రానికి ఇప్పుడు నెలకు ఉన్న ఆదాయం రూ.18,500 కోట్లు జీతాలు, పింఛన్లకు నెలకు రూ.6,500 కోట్లు, ఈ అప్పులకు వడ్డీలకు రూ.6,500 కోట్లు నెలకు మేం కట్టాలి. మేం తిన్నా తినకపోయినా.. టీ తాగినా, తాగకపోయినా ప్రతి నెల పదో తేదీ లోపు రూ.13 వేల కోట్లు చొప్పున కట్టాలి. మిగిలిన రూ.5 వేల కోట్లు, రూ.5,500 కోట్లతో మేం అభివృద్ధి, సంక్షేమం చేపట్టాలి. " అని అప్పులు గురించి వివరణ ఇచ్చారు. తాము అధికారంలోకి రాక ముందు అప్పులు చాలా తక్కువ ఉన్నాయని భ్రమ పడ్డామని రేవంత్ తెలిపారు. కానీ కుర్చీలో కూర్చున్న తర్వాతే అసలు సంగతి తెలిసిందని వివరించారు. "మీలాగే నేను కూడా రాష్ట్రానికి రూ.3.75 లక్షల కోట్ల అప్పు ఉందనుకున్నా. వచ్చే ఆదాయంతో అన్నీ చేయగలమనుకున్నా. కుర్చీలో కూర్చున్న తర్వాత అసలు విషయం బయటపడింది."

### గ్యారంటీలపై చర్చ జరగాలి

గ్యారంటీలు అమలు చేయలేమని చెప్పడం లేదన్నారు రేవంత్. ప్రస్తుతానికి తాము ఏదోలా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. "నేను గ్యారంటీల గురించి చెప్పడం లేదు.. నేను అప్పులకు తిరిగి చెల్లించే గ్యారంటీల గురించి చెబుతున్నా. నేను గ్యారంటీలు చేయమని చెప్పడం లేదు. మా పరుగు సాగుతోంది మా పరుగును సాగనివ్వండి. వేగం ఆనందాన్ని ఇస్తుంది. అది ప్రమాదకరం కూడా. ఢిల్లీలో అనేక గ్యారంటీలు ఇచ్చిన మోదీని ఎవరూ ప్రశ్నించడం లేదు. మోదీ గ్యారంటీలకు వ్యతిరేకమ్కైతే ఢిల్లీలో ఎందుకు ఇచ్చారు. మేం 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణాలను మూడు నెలల్లోపు మాఫీ చేశాం. భారతదేశంలో తొలిసారి నేను ఇంత రుణమాఫీ చేశా ఇప్పటి వరకు ఎవరూ చేయలేదు." అని తెలిపారు. ఇలా ఉచితాల గురించి చర్చ జరగాలని రేవంత్ అభిప్రాయపడ్డారు. అంతా మాట్లాడాలి అన్నారు. గదిలో ఒకటి మాట్లాడుతున్నారని బయట మరొకటి మాట్లాడుతున్నారని కొన్ని పార్టీలను ఉద్దేశించి విమర్శలు చేశారు. "ఒకే దేశం - ఒకే ఎన్నిక, నియోజకవర్గాల పునర్విభజన, ఇతర అంశాలపై కాకుండా వీటిపై చర్చ జరగాలి. మూల ధన వ్యయంపై (క్యాపిటల్ ఎక్స్‌పెండేచర్) చర్చ జరగాలి. నేను నెలకు రూ.500 కోట్లు కూడా క్యాపిటల్ ఎక్స్‌పెండేచర్‌పై పెట్టలేకపోతున్నా. రానున్న రోజుల్లో రాష్ట్రం, దేశం ఏం కావాలి."

### దక్షిణాదిపై బీజేపీ ప్రతీకారం

నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని తానే మొట్ట మొదట లేవనెత్తాని రేవంత్ గుర్తు చేశారు. "ఏం చేసినా బీజేపీకి దక్షిణాదిలో ఏం రావడం లేదు. దక్షిణాదిపై ప్రతీకారం తీర్చుకోవాలని బీజేపీ భావిస్తోంది. ఇందుకు నియోజకవర్గాల పునర్విభజన అనే ఆయుధాన్ని బీజేపీ ఎంచుకుంది. దక్షిణాది ప్రాతినిధ్యాన్నితగ్గించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. " అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కుటుంబ నియంత్రణ చేపట్టాలని ఎవరు ఆదేశించారు. కుటుంబ నియంత్రణ వచ్చాకే మేం ఇద్దరం, మాకు ఇద్దరం, మేం ఇద్దరం మాకు ఒక్కరు నినాదాలు వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇస్తే దక్షిణాది అమలు చేసింది. ప్రభుత్వం చెప్పింది చేస్తే మాపై ప్రతీకారం తీర్చుకుంటారా.? కుటుంబ నియంత్రణ విధానానికి ముందైన 1971 లెక్కల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన చేపట్టండి." అని కేంద్రానికి సూచించారు. "పిల్లలు ఎక్కువమంది కనడం అనేది వేరే అంశం. దానికి సమయం ఉంది. 30 ఏళ్ల తర్వాత చేపట్టమనండి. అప్పుడు దక్షిణాది సత్తా ఆధారంగా సంఖ్య పెరుగుతుంది. అప్పుడు మా నియోజకవర్గాలు పెరుగతాయి." అని నవ్వుతూ కేంద్రంపై విమర్శలు చేశారు.

### లాభపడేది బీమారు మాత్రమే

"దక్షిణాది రాష్ట్రాలే కాదు పంజాబ్ నుంచి మనీష్ తివారి ఏం చెబుతున్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు నష్టమే. బీమారు (బిహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్) రాష్ట్రాలే ఎక్కువగా లబ్ధిపొందుతున్నాయని చెబుతున్నారు. పంజాబ్ కూడా లాస్ అవుతోంది. ఉత్తరప్రదేశ్‌లో 80 సీట్లు ఉంటే 50 శాతం పెంచాలనుకుంటే 120 అవుతాయి. తమిళనాడులో 39 సీట్లున్నాయి. 50 శాతం చొప్పున పెంచితే 60 వస్తాయి. ఇప్పుడు ఆ రెండు రాష్ట్రాల తేడా 40 సీట్లు ఉంటే ప్రోరేటా ప్రకారం చేస్తే 60 సీట్లు తేడా వస్తాయి. ఒక్క రాష్ట్రంలోనే ఇంత తేడా ఉంటే మిగతా రాష్ట్రాల పరిస్థితి ఏమిటి? దక్షిణాదిలో మొత్తం 126 ఉంటే 50 శాతం ప్రకారం పెరిగితే ఇంకో 60 నుంచి 62 సీట్లు గరిష్టంగా పెరుగుతాయి. 185 సీట్లతో మావి పూర్తవుతాయి. మీకు మంచి హృదయం ఉంటే ఎందుకు అఖిలపక్షం పెట్టడం లేదు.. ఇది ప్రభుత్వపరమ్కైన నిర్ణయం. ఎందుకు అధికారులకు వదిలేస్తున్నారు. నిర్ణయాలు ప్రభుత్వాలు తీసుకోవాలి." అని తెలిపారు. ఈ విషయంలో దేశమంతా ఏకం కావాలని రేవంత్ పిలుపునిచ్చారు."దక్షిణాది రాష్ట్రాలే కాదు ఉత్తరాది రాష్ట్రాలు కలిసి రావాలి. పంజాబ్ వంటివి కలిసి రావాలి పంజాబ్‌లో బీజేపీకి ఏం లేదు. అందుకే వాళ్లకు అక్కడ ఏం తగ్గినా ఇబ్బంది లేదు. వాళ్లకు ఒకట్రెండు దక్కలేదు. వాళ్లు ఒక్క పార్టీ ప్రయోజనాల కోసం చూసుకుంటున్నారు.

### కులాల లెక్కలు లేకపోవడం ఏంటీ

75 ఏళ్ల ప్రజాస్వామ్యం దేశంలో కులాల లెక్కలు లేకపోవడం ఏంటని రేవంత్ ఆశ్చర్య వ్యక్తం చేశారు. అందుకే కులగణనకు ముందుకొచ్చామని వివరించారు."మీరు ఏ కంపెనీని చూసిన ఏడాదిలో వచ్చిన లాభాలు, నష్టాలు లావాదేవీల చిట్టా ఉంటుంది. అలాంటప్పుడు 75 ఏళ్ల ప్రజాస్వామ్యం తర్వాత ఏ కులం లెక్కలో ఎంతో తెలియకపోతే ఎలా? జనాభా లెక్కల్లో ఎస్సీ, ఎస్టీ లెక్కలు చేస్తున్నప్పుడు బీసీ లెక్కలు ఎందుకు చేయకూడదు. మేం అందుకే జన గణనలో కుల గణన చేపట్టాలని శాసనసభలో తీర్మానం పెట్టాం." అని తెలిపారు. బీజేపీ మతాలను రెచ్చగొట్టినట్టు కులాలను మేం రెచ్చగొట్టడం లేదని రేవంత్ స్పష్టం చేశారు. "మోదీ ప్రభుత్వంలో ఎంత మంది మైనారిటీలు ఉన్నారో మీరు చెప్పండి. స్వాతంత్ర్య ఉద్యమంలో మైనారిటీలు పాల్గొనలేదా అమరులు కాలేదా.? ప్రధానమంత్రి ఎందుకు ఇవ్వలేదో అడగండి. ప్రధానమంత్రి ఏ ఒక్క మతానికి అన్యాయం చేయకూడదు కదా.? ప్రతి మత విశ్వాసాన్ని మేం గౌరవిస్తున్నాం. మనం దసరా, నవరాత్రి జరుపుకోవడం లేదా.? తిరుపతి వెళ్లే వారికి రాయితీలు ఇస్తున్నాం. ఈ దేశంలో ఉన్న ప్రతి మతంలోని వ్యక్తి విశ్వాసాలను మనం గౌరవించాలి. హిందూ, ముస్లిం, క్రైస్తవం ఎవరిమ్కైనా...? 200 ఏళ్లకుపైగా పాలించిన బ్రిటిషర్లు వెళ్లిపోయిన తర్వాత ఆంగ్లో ఇండియన్లకు పార్లమెంట్, అసెంబ్లీలో ప్రాతినిధ్యం ఇచ్చాం. " అన్నారు.

### భాషపై జబర్దస్ ఏంటీ?

త్రిభాషా విధానంపై కూడా రేవంత్ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "ఏ భాషా నేర్చుకోమని జబర్దస్ చేయాల్సిన అవసరం లేదు. కాలేజీల్లో మనం ఫ్రెంచ్, జర్మన్, సంస్కృతం నేర్చుకుంటాం.. హిందీ అధికార భాష కాదు, ఎక్కువ మంది మాట్లాడే భాష తర్వాత తెలుగు, బెంగాలీ. ఎక్కువ మంది మాట్లాడతారు. హిందీ కోసం మోదీ, అమిత్ షా ఎందుకు పట్టుపడుతున్నారు. హిందీని పట్టుకొని తెలుగు, బెంగాలీని ఎందుకు వదిలేస్తున్నారు హిందీ ఆప్షనల్‌గా ఉంటే మాకు ఇబ్బంది లేదు. నేను ఇప్పుడు హిందీలోనే మాట్లాడుతున్నా. కానీ మమ్మల్ని ఎక్కువగా కొట్టాలని చూడొద్దు. మేం దానికి వ్యతిరేకం బిజినెస్, ఉద్యోగం కోసం ఇంగ్లిష్ నేర్చుకుంటున్నాం.. ఇది మన మాతృ భాష కాదు" అని కేంద్రానికి సలహా ఇచ్చారు.

### బీజేపీది ఐస్ ఆర్ నైస్ పాలసీ

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మరోసారి గెలవలేకపోవడంపై రేవంత్ రెడ్డి తన స్టైల్‌లో విమర్శలు చేశారు. "మాకు అనుబంధ సంస్థలుగా యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, విద్యార్థి కాంగ్రెస్ ఉన్నాయి. బీజేపీకి అనుబంధ సంస్థలుగా ఈడీ, సీబీఐ, ఐటీ ఉన్నాయి. వారు నైస్ ఆర్ ఐస్‌తో పోరాడుతున్నారు. నైస్ అంటే నార్కొటిక్స్, ఇన్‌కంటాక్స్ బ్యూరో, సీబీఐ, ఐడీ... ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారికి బీజేపీ నుంచి నైస్ కావాలా ఐస్ కావాలా అని ఫోన్ వస్తుంది. నైస్ వస్తే జైలుకు పోతారు. ఐస్ వస్తే బీజేపీ టిక్కెట్ వస్తుంది" కాంగ్రెస్‌లో విభేదాలపై కూడా రేవంత్ మాట్లాడారు." అత్యంత ప్రజాస్వామ్యయుతంగా, ఉదారంగా ఉండడమే మా బలహీనత 50 ఏళ్లు రాజ్యసభ సభ్యులుగా ఉన్నవాళ్ళు కూడా తర్వాత టికెట్ ఇవ్వకపోతే మా నేతలు జంతర్‌మంతర్‌లో ధర్నా చేస్తారు. మీరు ఇంటర్వ్యూలు చేస్తారు.. బీజేపీలో అద్వానీ, మనోహర్‌జోషి వంటి పెద్ద నేతలను పక్కనపెట్టిన ఒక్కరూ మాట్లాడరు." అని ఆవేదన వ్యక్తం చేశారు.

### మోదీ, షా భద్రాచలం రావడం లేదు

కుంభమేళాకు తన ఫ్యామిలీ వెళ్లిందని చెప్పారు రేవంత్. భద్రాచలం రావాలని మోదీ, అమిత్ షాను తాను ఆహ్వానించాని అయినా వాళ్లు రాలేదని అన్నారు. మా గ్రామంలో రామ మందిరం ఉన్నా భద్రాచలం పరమ పవిత్ర క్షేత్రమని నమ్ముతానని అయినా మోదీ, అమిత్ షా రావడం లేదు విమర్శించారు.
ఒలిపింక్స్ గేమ్స్‌లో హైదరాబాద్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని ఇప్పటికే క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు వినతిప్రతం ఇచ్చామన్నారు రేవంత్. "హైదరాబాద్ ఇప్పటికే మిలటరీ గేమ్స్, నేషనల్ గేమ్స్, ఆఫ్రో-ఏషియన్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇచ్చింది. నిఖత్ జరీన్, సానియా మీర్జా, పి.వి.సింధు సహా ఒలింపిక్స్, క్రికెట్‌లో రాణించిన వారంతా తెలంగాణ నుంచి వచ్చారు. అహ్మదాబాద్ కన్నా మా దగ్గర వంద రెట్లు ఎక్కువగా వసతులున్నాయి. మీరు నిజ నిర్ధారణ బృందం పంపండి. అహ్మదాబాద్, హైదరాబాద్‌ల్లో ఏమేం వసతులున్నాయో తేల్చండి.. ఒలింపిక్స్ గేమ్స్ హైదరాబాద్‌కు అవకాశం ఇవ్వాలని మేం ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రపంచ సుందరి పోటీలు మేలో హైదరాబాద్‌లో జరగబోతున్నాయి. ప్రపంచ సుందరి పోటీలు హైదరాబాద్‌లో జరుగుతున్నప్పుడు ఎందుకు ఒలింపిక్స్ జరగకూడదు." అని ప్రశ్నించారు. అహ్మదాబాద్‌కు నరేంద్ర మోదీ బ్రాండ్ అంబాసిడర్ హైదరాబాద్ బ్రాండ్‌ను రేవంత్ రెడ్డి ఎక్కడికి తీసుకెళతారో చూడండి అని తెలంగాణ సీఎం అభిప్రాయపడ్డారు.

# మహిళా ఫిర్యాదుల విండో

# మహిళా సాధికారితకై ముందడుగు

### అబలకు అభయంతో ఆపన్న హస్తం

### ఎస్పీ సతీష్ కుమార్

**గుంటూరు (ప్రశ్న న్యూస్ )** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ట్రైనీ ఐపిఎస్ అధికారి దీక్షా పర్యవేక్షణలో గుంటూరు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో మహిళా ఫిర్యాదుల విండో అనే కార్యక్రమాన్ని నిర్వహించి, తక్షణమే మహిళల ఫిర్యాదుల పరిష్కారానికి చొరవ చూపిన గుంటూరు జిల్లా పోలీస్ అధికారులు, ప్రపంచ వ్యాప్తంగా కార్యచరణను వేగవంతం చేయండి అనే నినాదంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో గుంటూరు జిల్లాలో కూడా మహిళల ఫిర్యాదులను సేకరించి వెంటనే పరిష్కరించడానికి మహిళా ఫిర్యాదుల విండో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మహిళలు పోలీస్ స్టేషన్ స్థాయిలోనే అపరిష్కృతం పెండింగ్ ఉన్న సమస్యలను,భద్రత రక్షణకు సంబంధించిన సమస్యలను, న్యాయపరమైన అవగాహనకు సంబంధించిన విషయాలను సరళీకృత విధానంలో వేగంగా పరిష్కరించుకోవడానికి మహిళా ఫిర్యాదుల విండో కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. ప్రతి పోలీస్ స్టేషన్లోని మహిళా సహాయత కేంద్రం ఉమెన్ హెల్ప్ డెస్క్ నందు ఏర్పాటు చేసిన మహిళా ఫిర్యాదుల విండో ఉమెన్ గ్రీవెన్స్ విండో మహిళా పోలీస్ అధికారులు సిబ్బందితో మహిళల ఫిర్యాదులను స్వీకరించి, కౌన్సిలింగ్ తో పరిష్కారం అయ్యే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి, పరిష్కారం కానీ ఫిర్యాదులపై చట్ట ప్రకారం పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరిగినది. కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోనీ మహిళల నుండి 64 ఫిర్యాదులు అందగా వాటిలో 57 ఫిర్యాదులు పోలీస్ స్టేషన్ల స్థాయిలో పరిష్కరించి, మిగిలిన 07 ఫిర్యాదుకు సంబంధించి ఆయా పోలీస్ స్టేషన్లలో చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగింది.




గుంటూరు జిల్లాలో ఇప్పటికే మహిళల భద్రత మరియు సంరక్షణకు సంబంధించి మహిళా మీకోసం అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టి ఆపదలో ఉన్న మహిళలకు భరోసా కల్పిస్తూ, ఒంటరిగా ప్రయాణించే మహిళలకు ప్రయాణ సహాయాన్ని అందిస్తూ, ర్యాగింగ్ మరియు ఈవ్ టీజింగ్ బారినుండి విద్యార్థినులను రక్షిస్తూ, వారి వ్యక్తిగత భయాలను, సమస్యలను పరిష్కరిస్తూ గుంటూరు జిల్లా మహిళలకు మా పోలీసు వారు ఎల్లప్పుడూ అండగా ఉన్నారనే అభయాన్ని అందిస్తూ మహిళల రక్షణకై ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామనీ ఎస్పీ ఈ సందర్భంగా తెలిపారు. మహిళా ఫిర్యాదులు విండో కార్యక్రమానికి అందిన ఫిర్యాదులలోనీ కొన్ని ఫిర్యాదులు. ప్రతిపాడు పోలీస్ స్టేషన్లోని ఒక గ్రామానికి చెందిన వృద్ధురాలి బాగోగులు చూడకుండా తమ కొడుకులు వేధిస్తున్నారని అందిన ఫిర్యాదు పై వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి సమస్య పరిష్కరించడం జరిగింది. పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక కాలనీలో ప్రక్క ప్రక్క నివసించే ఇరువురి ఇళ్ల మధ్యలోనీ గోడ విషయంలో జరుగుతున్న తగాదాలను పరిష్కరించడం జరిగినది. వట్టిచెరుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామంలో చాలా కాలం నుండి ఒక అమ్మాయికి ఒక అబ్బాయి ఫోన్లో మెసేజ్లు పెడుతూ, ఫోన్లు చేస్తూ మానసికంగా ఇబ్బంది పెడుతున్నాడని అందిన ఫిర్యాదుపై కేసు నమోదు చేయడం జరిగింది. ప్రతిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామంలో వివాహిత మహిళను భర్త వదిలిపెట్టి వెళ్ళగా, ఆమెను ఇంట్లో నుండి వెళ్లిపొమ్మని అత్తమామలు వేధిస్తున్నారని అందిన ఫిర్యాదు మేరకు కౌన్సిలింగ్ నిర్వహించి సమస్యను పరిష్కరించడం జరిగింది. అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఒక మహిళను ఒక వ్యక్తి అసభ్యంగా మాట్లాడుతూ, తిడుతున్నారని అందిన ఫిర్యాదు తెలియదు మేరకు కౌన్సిలింగ్ నిర్వహించి సమస్యను పరిష్కరించడం జరిగింది.

# జగిత్యాల జిల్లా లో లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం

# (ఎల్ ఆర్ ఎస్)పై అవగాహన సదస్సు:కలెక్టర్ సత్య ప్రసాద్

**-ప్రభుత్వం 25 శాతం రాయితీ వర్తించేలా వెసులబాటు**

**-దరఖాస్తు చేయడానికి ఈ నెల 31 ఆఖరి రోజు**

**-మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక కాల్ సెంటర్లు**





**జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)** ఎల్ ఆర్ ఎస్ (లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం) పెండింగ్ దరఖాస్తులను వేగంగా క్లియర్ చేయటానికి ప్రభుత్వం 25 శాతం రాయితీ ఇచ్చింది. వాస్తవానికి ఎల్ ఆర్ ఎస్ కు ప్రభుత్వం 26 ఆగస్టు 2020 ను కటాఫ్ తేదీగా నిర్ణయించిన విషయం తెలిసిందే. ఆ గడువులోగా వచ్చిన దరఖాస్తులు 25.68 లక్షలు. ఇప్పుడు సవరించిన మార్గదర్శకాల ప్రకారం కటాఫ్ తేదీలోపు లేఅవుట్లో ప్లాట్ కొనుగోలు చేసి, నాడు ఎల్ ఆర్ ఎస్ కు దరఖాస్తు చేయనివారికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఇప్పుడు దరఖాస్తు చేసుకుంటే రాయితీ వర్తించేలా వెసులబాటు ఇచ్చింది. కాగా, 2020లో ఎల్ఆర్ఎస్ కోసం వచ్చిన 25.68 లక్షల దరఖాస్తుల్లో ప్రభుత్వ భూములు, నిషేధిత భూములకు సంబంధించినవి 2.50 లక్షలు. జలవనరులకు 200 మీటర్ల సమీపంలో ఉన్నవి సుమారు 4 లక్షలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం వీటిని ఆమోదించాలా లేదా అనే నిర్ణయం తీసుకుంటారు. జగిత్యాల జిల్లాలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పైన అవగాహన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్. పాల్గొన్నారు.లే అవుట్ క్రమబద్ధీకరణ అనేది ప్రభుత్వం సామాన్య ప్రజలకు భారం తగ్గించాలని అనే ఉద్దేశంతో ఎల్ ఆర్ ఎస్ రాయితీ ఇచ్చింది అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల చేసుకుంటే 25% శాతం తగ్గింపు వర్తిస్తుందని, కావున దీనిని సామాన్య ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అధికారులకు ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్,ఎంపీడీవో, సబ్ రిజిస్టర్ అధికారులు, సంబంధిత అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా మండల వారిగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల వివరాలను మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారని తెలిపారు. ఖచ్చితంగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల లబ్ధిదారులు క్రమబద్దీకరణ పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. దరఖాస్తుల లే అవుట్ క్రమబద్ధీకరణ పైన పలు అంశాలపై పై దిశా నిర్దేశం చేశారని తెలిపారు. ఎల్ ఆర్ ఎస్ పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు ఎంపీడీవో ,ఎంపీవోలు ఆదేశించారు.ఈ నెల 31 వరకు చివరి రోజు కావున ఎక్కువ మొత్తంలో దరఖాస్తుల చేపట్టాలని అన్నారు.ఎల్1 ఎల్ 2 ఎల్ 3 రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక కాల్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం అని ఏమైనా సలవాలు ఇబ్బందులు ఉన్నా కాల్ సెంటర్లో సంప్రదించాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత,డిపిఓ మధన్ మోహన్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఫీజుల పేరిట విద్యార్థులను వేధిస్తున్న

# జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం

**ఎస్ఎఫ్ఐ, ఎఐవైఎఫ్ ఎఐఎస్ఎఫ్ జిల్లా కమిటీలు**






**హైదరాబాదు (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జ్యోతిష్మతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్సెస్ కళాశాలలో ఫ్రీ సీటు పొందిన పాలిటెక్నిక్ విద్యార్థుల నుండి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తుంది.విద్యార్థులు, తల్లిదండ్రులు కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవింద్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి యుగేందర్ , ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్ లు మాట్లాడుతూ జిల్లాలోని జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్సెస్ కళాశాలలో ఫ్రీ సీటు పొందిన ఇంజనీరింగ్ విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నది. కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న సమయంలో ఎలాంటి ఫీజులు లేవని, ఫీజు రీయింబర్స్మెంట్ వర్తిస్తుందని చెప్పి, తీరా జాయిన్ అయ్యాక మెరిట్, ఫ్రీ సీటు పొందిన విద్యార్థుల నుంచి అక్రమంగా కళాశాల యాజమాన్యం ఫీజులు వసూలు చేస్తున్నది. మెరిట్ విద్యార్థులు ఫ్రీ సాధించి జ్యోతిష్మతిలో చేరితే ఫీజుల గురించి ఒత్తిడి చేస్తుండడంతో, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఒత్తిడికి గురవుతున్నారు. కావున పై విషయంలో విచారణ జరిపించి జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేయవద్దని, విద్యార్థులకు న్యాయం చేయగలరని వారు డిమాండ్ చేశారు. అదనపు భారం విద్యార్థులపై యాజమాన్యం మోపకూడదు విద్యార్థులకు ఎలాంటి ఫీజులు వసూలు చేయకూడదు అని వారిని ఫీజులు కడితేనే మిడ్ ఎగ్జామ్ కు అనుమతిస్తాం అని విద్యార్థులను ఆందోళనకు గురి చేస్తున్నారు కావున ఇప్పటికైనా యాజమాన్యం విద్యార్థులకు న్యాయం చేయాలని వారు కోరారు అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇదే పరిస్థితి నెలకొంది కావున కలెక్టర్ స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పైపులైను పనులను అడ్డుకున్న గ్రామస్థులు

**నందిగామ** నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం నందలూరు వద్ద పైపు లైన్ పనులను గ్రామస్థులు అడ్డుకున్నారు. నందలూరు వద్ద ఉన్న వైరా, కట్టలేరు నుంచి నీటి తరలించేందుకు పనులు చేస్తున్న కంచికచర్ల మండల గండేపల్లి సెంథినీ ఫ్యాక్టరీ యాజమాన్యం పై గ్రామస్తులు విరుచుకుపడ్డారు. వేసవి సమయంలో నీటిని సెంథినీ ఫ్యాక్టరీ కి తరలిస్తే నీటి సమస్య ఉంటుందని నందలూరు, తాటిగుమ్మి, జమ్మవరం గ్రామస్తులు వాపోయారు...ప్రతి సంవత్సరం కంపెనీ ఇలాగే చేస్తుందని ఎవరూ అడ్డుకోవడం లేదన్నారు

## ప్రతి రంగంలో మహిళల ప్రస్థానాన్ని,

## వారి స్థానాన్ని సమీక్షించాలి

**నందిగామ** యూసఫ్ గూడా లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో , స్మాల్, మీడియం ఎంటర్ప్రైజెస్ ప్రాంగణంలో మహిళా సాధికారత యాక్షన్ ప్లాన్ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క, సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్ హాజరయ్యారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు సమాన వేతనాలు ఉండాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం . మహిళల కష్టానికి తగిన ఫలితం ఉండాలన్నదే మహిళా దినోత్సవ ఆవిర్భావానికి కారణంగా నిలిచింది. భూగర్భం నుండి అంతరిక్ష రంగం వరకు అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు రావాలి. మహిళల కష్టానికి తగిన ఫలితం దక్కినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం. మహిళలు ఎంత ఎత్తుకు ఎదిగిన వివక్షత కొనసాగుతూనే ఉంది. మహిళలు ఎమ్మెల్యేలు మంత్రులు ఐఏఎస్లు అయినా లైంగిక అసమానతలను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఒకప్పుడు మహిళలకు వ్యవసాయం, పరిశ్రమలు మాత్రమే ఉపాధి మార్గాలు. కానీ ఇప్పుడు ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు . అయినప్పటికీ మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు పోవడం లేదని అన్నారు.ప్రతి రంగంలో మహిళల ప్రస్థానాన్ని, వారి స్థానాన్ని సమీక్షించాలి. లింగ సమానత్వం విషయంలో ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంత మేర మనం చేరుకోగలుగుతున్నామో ఆవలోకనం చేసుకోవాలి. మహిళలకు సమానత్వం, సమాన అవకాశాలు రావాలి. లింగ అంతరాలను తుంచితినే సమాజంలో సమానత్వం. శారీరకంగా మహిళలకు ఎన్నో ప్రతికూలతలు ఉన్నాయి. వాటన్నిటినీ అధిగమించి మహిళలు మందంజ వేస్తున్నారు. మహిళల ప్రతికూలతలను దృష్టిలో ఉంచుకొని విధానాల రూపకల్పన జరగాలి. ఆదిశలో ప్రజా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది.

మహిళా అనుకూలంగా అత్యుత్తమ విధానాన్ని రూపొందించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తున్నాం. అనుభవజ్ఞులంతా సలహాలు సూచనలు చేస్తే, అనుగుణంగా నూతన విధానాన్ని రూపొందిస్తాం. లింగ సమానత్వాన్ని సాధించడంలో మహిళా సంఘాల పాత్ర గణనీయంగా ఉంది. మహిళా సంఘాలు మహిళలకు ఆర్థిక రక్షణతో పాటు సామాజిక భద్రత కల్పిస్తున్నాయి. అన్ని రంగాల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. పెట్రోల్ పంపులు, ఆర్టీసీ అద్దె బస్సులను మహిళా సంఘాలకు కేటాయిస్తున్నాం. అదా నీ అంబానీలకి ఫలితమైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అందిస్తున్నాం. త్వరలో మరిన్ని వ్యాపారాల్లోకి మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాం. ఏడాది అనుకున్న లక్ష్యాలకు మించి మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించామని అన్నారు.

## పిఎంజే జ్యువెల్స్ ఆధ్వర్యంలో

## అతిపెద్ద వెడ్డింగ్, హాఫ్ సారీ ఆభరణాల ప్రదర్శన

**హైదరాబాద్** హైదరాబాద్లో పిఎంజే జ్యువెల్స్ ఆధ్వర్యంలో అతిపెద్ద వెడ్డింగ్, హాఫ్ సారీ ఆభరణాల ప్రదర్శన. 7 నుండి 9 వరకు జరిగే 3 రోజుల పాటు జరగనున్న ప్రదర్శనలో ఇంతకు ముందు చూడని 10 వేలకు పైగా హస్తకళా డిజైనర్ ఆభరణాల ప్రదర్శన వుంటుంది. . దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రియమైన ఫైన్ జ్యువెలరీ బ్రాండ్ అయిన పిఎంజే జ్యువెల్స్ ఆధ్వర్యంలో బంజారాహిల్స్లోని తాజ్ కృష్ణలో అతిపెద్ద వెడ్డింగ్, హాఫ్ సారీ ఆభరణాల ప్రదర్శనను ప్రారంభించారు. ఆభరణాల ప్రదర్శనలో 20000 పైగా పిఎంజే యొక్క అత్యుత్తమ హ్యాండ్ మేడ్ డిజైనర్ ఆభరణాల శ్రేణిని ప్రదర్శించారు. ఈ ప్రదర్శన హైదరాబాద్లో ఇప్పటివరకు అతిపెద్ద వివాహ, హాఫ్ సారీ ఆభరణాల ప్రదర్శనగా నిలిచింది.

## సీజనల్ హాస్టళ్ల పనితీరును మెరుగుపరుస్తాం

**- వలసల నివారణకు చరలు తీసుకుంటాం**

**- అసెంబ్లీలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్**

**అమరావతి:** యువగళం పాదయాత్ర ఆలూరు, ఆదోని కొనసాగుతున్నపుడు కుటుంబాలు మూకుమ్మడిగా వలసల వెళ్లడం చూశాను, ఒకే వాహనంపై 200మంది వెళ్లడం గమనించాను. అవన్నీ చూశాక ఇరిగేషన్, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేసి, సాగు, తాగునీరు ఇస్తామని హామీ ఇచ్చాను. ఇచ్చిన మాట ప్రకారం సాగు, తాగునీరు ఇచ్చే బాధ్యత ఎన్ డిఎ ప్రభుత్వం తీసుకుంటుంది. నంద్యాల తర్వాత నేను కర్నూలుకు పాదయాత్రకు వెళ్లాను. రెండు ప్రాంతాల నడుమ ఎంతో వ్యత్యాసం కన్పించింది. కర్నూలు జిల్లాలో శివారు ప్రాంతాలకు సైతం సాగు, తాగునీరు అందించడమే మా లక్ష్యం.

ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో రెండుసార్లు చర్చించాను. గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియో, లిటరసీలో కర్నూలు వెనుకబడి ఉందన్నది వాస్తవం. అందుకే రాబోయే డిఎస్సీలో కర్నూలుకు ఎక్కువమంది ఉపాధ్యాయులు రాబోతున్నారు. విద్యార్థులకు అపార్ ఐడి ని కేంద్రం మ్యాండేట్ చేస్తోంది. కెజి నుంచి పిజివరకు ఒక కంట్రోల్ రూమ్ పెట్టి విద్యార్థులను ట్రాక్ చేస్తాం, ఇందుకు అవసరమైన ఐటి ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ను తయారు చేస్తున్నాం. ఒక్కరు కూడా డ్రాపవుట్ కాకూడదనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. సీజనల్ హాస్టల్స్ కు సంబంధించి కేవలం భోజనం పెట్టడానికి మాత్రమే అవకాశం ఉంది, హాస్టల్ వసతులు లేవు. కరువు ప్రాంతాల్లో ప్రజలు వేరేచోటకు వలసలు వెళ్లిన సమయంలో అక్కడ అడ్మిషన్లు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. హాస్టళ్ల పనితీరు, విద్యార్థుల ట్రాకింగ్ ఉంటేనే డ్రాపవుట్స్ తగ్గుతాయి. రాష్ట్రంలో 2024-25లో 121 సీజనల్ హాస్టళ్లు ఉండగా, వాటిలో 6,040 మంది విద్యార్థులకు భోజన వసతి కల్పించాం. ఇందుకోసం 6.04కోట్లు ఖర్చు పెడుతున్నాం. సీజనల్ హాస్టళ్ల నిర్వహణ ఇప్పటివరకు ప్రణాళికాబద్ధంగా లేదు. వివిధ సంవత్సరాల్లో ఎక్కువ, తక్కువలు ఉన్నాయి. పిల్లలకు మెరుగైన విద్య అందించాలన్నదే మా లక్ష్యం. పిల్లల వలసల నివారణకు గత ప్రభుత్వం పనిచేయలేదు. సీజనల్ హాస్టళ్ల పనితీరు మెరుగుదలకు అసెంబ్లీ అయ్యాక శాసనసభ్యులతో చర్చిస్తాం. హాస్టళ్ల పనితీరు మెరుగు, గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియో, స్టూడెంట్ టీచర్ రేషియో మెరుగుదలకు వచ్చే మూడేళ్లు కలసి పనిచేద్దాం. బిసి, ఎస్సీ హాస్టళ్లను కన్వర్జెన్స్ చేసి సీజనల్ హాస్టళ్ల పనితీరు మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటాం. రాబోయే మూడేళ్లలో హాస్టళ్ల పనితీరులో మార్పు తెస్తాం. సీజనల్ హాస్టళ్లకు సంబంధించి పలు పత్రికల్లో ఆర్టికల్స్ వచ్చాయి, ఏ మీడియాలో వచ్చినా సీరియస్ గా తీసుకుంటున్నాం. రాబోయే రెండు, మూడునెలల్లో సీజనల్ హాస్టళ్ల పనితీరులో మార్పును గమనిస్తారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## టీడీఆర్ బాండ్ల జారీలపై

## సిఐడి విచారణ

**అమరావతి** గత ప్రభుత్వంలో విశాఖపట్నంలో టీడీఆర్ బాండ్ల జారీలో జరిగిన అక్రమాలపై రీజినల్ విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ తో పాటు సీఐడీ విచారణ కొనసాగుతుందన్నారు మంత్రి నారాయణ...విచారణ నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు...అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు.

టీడీఆర్ బాండ్ల జారీలో ఒక్క విశాఖపట్నంలోనే కాకుండా తణుకు,తిరుపతిలో కూడా అక్రమాలు జరిగాయన్నారు...తణుకులో 63.24 కోట్ల విలువైన బాండ్లు ఇవ్వాల్సి ఉండగా 754 కోట్లకు బాండ్లు జారీ చేసారని అన్నారు...రూరల్ ఏరియాలో భూమి ఇచ్చి పట్టణంలో ఉన్న ఇంటి అడ్రస్ ఇవ్వడంతో ఆ ఇంటి విలువ ఆధారంగా బాండ్లు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. ఇదే విధంగా తిరుపతిలో 170..99 కోట్ల విలువైన 29 బాండ్లు జారీ చేసారన్నారు..గత ప్రభుత్వంలో టీడీఆర్ లు జారీలో అక్రమాలు జరగడంతో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐదు నెలల పాటు టీడీఆర్ లు నిలిపివేసామని సభలో తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 965 టీడీఆర్ బాండ్ల జారీ పెండింగ్ లో ఉండగా...482 దరఖాస్తులకు షార్ట్ ఫాల్ ఇచ్చారని..265 దరఖాస్తులకు గిఫ్ట్ డీడ్ ఇవ్వాల్సి ఉందన్నారు...మరో 218 దరఖాస్తులు నోటీపై చేసారని,బాండ్లు జారీ చేయాల్సి ఉందని మంత్రి స్పష్టం చేసారు. గత ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్ల జారీలో అక్రమాలతో పాటు అన్ని అంశాలపై మూడో నెలల్లో స్పష్టత ఇస్తామని మంత్రి నారాయణ తెలిపారు.

సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవా సంస్థ ఆధ్వర్యంలో

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న బండి రమేష్



**మూసాపేట (ప్రశ్న న్యూస్)** సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మూసాపేట వై జంక్షన్ వద్ద గల అభినందన్ గ్రాండ్ హోటల్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంస్థ అధ్యక్షురాలు అరుణ ను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా రమేష్, మాట్లాడుతూ ఆకాశం సగం అవకాశాల్లో సగం ఇవ్వమనే స్థాయి నుంచి ఆకాశమే హద్దుగా ఎదిగిన మహిళ తీరు అద్భుతమని కొనియాడారు. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష పదవికి సైతం పోటీ పడే స్థాయికి మహిళ ఎదగడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను మోదీ అంబానీ అదానీ లకు దోచుపెడుతున్నారు

- సమాజాన్ని మార్చడమే కమ్యూనిస్ట్ పార్టీ లక్ష్యం
- ప్రజాస్వామ్య విప్లవం రావాలి
- సామాజిక న్యాయం జరగాలి
- దేశానికి ఆర్ ఎస్ ఎస్ ప్రమాదకారి
- సంపద అందరికి అందాలి
- రెండవరోజు వర్క్ షాప్ లో వక్తలు




**రాజమండ్రి (ప్రశ్న న్యూస్)** సమాజంలో మార్పు తీసుకు వచ్చేందుకు కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మాజీ కమ్యూనిజం ఎడిటర్ ఎంసి వెంకటేశ్వర్లు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో జరుగుతున్న సిపిఐ జిల్లా కార్యకర్తల వర్క్షాపులో ఆయన మాట్లాడారు. మూడు రోజుల శిక్షణా తరగతుల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం కులం, వర్గ, సామాజిక న్యాయం అనే అంశంపై ఆయన మాట్లాడారు. ఈ వర్క్షాపుకు సిపిఐ జాతయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనిజ ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. సిపిఐ జిల్లా ప్రదాన కార్యదర్శి తాటిపాక మధు శిణా తరగతులను పర్యవేక్షించారు. ఈ క్లాస్ కు ప్రజానాట్య మండలి అధ్యక్షులు ముప్పన కుమార్ అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో నేటి సమాజంలో నూటికి ఎనభై శాతం మంది తమ రెక్కలపై ఆధారపడి జీవిస్తున్నారని, సంపద కొందరి చేతుల్లోనే ఉండిపోయిందన్నారు భారత కమ్యూనిస్టు పార్టీలో పని చేసే వారికి కొంత అవగహాన ఇండాల్సిన అవసరం ఉందన్నారు. ఒక్కక్క సామాజీక వర్గంలోనూ అనేక కులాలు ఉన్నాయని గుర్తు చేసారు. దేశంలో శ్రమ చేసే వారికి గౌరవ ఉవ్వడంతో పాటు సంపదలో వాటా ఇవ్వాలన్నారు. భారత దేశంలో మొదట కులాలు లేవని, అయితే ఆర్యుల రాకతో చేసే పనిని బట్టి కులాలు ఏర్పడ్డాయన్నారు. దేశంలో ఉన్న ద్రావిడులను ఆర్యులు పథకం ప్రకారం దెబ్బకొట్టి వర్ణాలుగా విభజించారని, ఆతరువాత కులాలు ఏర్పడ్డాయన్నారు. కార్మిక సిద్దాంత కలిగిన కమ్యూనిస్ట్ పార్టీ బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉంటుందన్నారు. ఎస్.సి, బిసి, ఎస్.టి, పేదలు రాజ్యాధికారానికి చేరువకావాలన్నారు. ఆయా వర్గాలలో రాజకీయ చ్కైతన్యం నింపి, నూతన సమాజ నిర్మాణానికి కమ్యూనిజం కృషి చేస్తుందన్నారు. యువతకు ఉపాధికల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. సమాజంలో ఆరు శాతం ఉన్న అగ్రవర్ణ కులాలు పాలన చేస్తున్నాయని, మిగిలిన 94 శాతం కులాలు పాలితులుగా ఉండిపోతున్నారని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు, జగన్లు రెండు సామాజి వర్గాలకు రాష్ట్ర సంపదను దోచి పెడితే, ప్రధాని మోడీ అంబాని, ఆధానిలకు దోచుపెడుతున్నాడని విమర్శించారు. పేదలకు చిన్న చిన్న పథకాలతో అరకొర నిధులు ఇస్తూ మొత్తం దేశ సంపదనలో 98 శాతం పెట్టుబడి దారులకు దారా దతం చేస్తున్నారని, అన్నారు. ప్రజల్లో చ్కైతన్యం కలిగి ప్రభుత్వాలను నిలదీయాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలు కమ్యూనిస్టు ఉద్యమాల వలనేని ఇది ప్రజల్లోకి తీసుకు వెళ్ళాల్సిన భాధ్యత ప్రతీ కమ్యూనిస్టుపై ఉందన్నారు. భారత దేశంలో కుల సంఘాలు లేని కులం ఒక్కటి కూడా లేదని పేర్కొన్నారు. ఎటు చూసిన కులం ఉందని అన్నారు. కులం , మతం పునాదులుగా నేటి పాలకులు రాజకీయాలు మార్చేసారని, ఇది సరైన విధానం కాదన్నారు. దీనికి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందన్నారు. సోషలిజం ద్వారానే ఈసమాజానికి మేలు జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్య విప్లవం ద్వారానే సమానత్వం, సోషలిజం సాధ్యమవుతాయని అన్నారు. ధనిక, పేద అనేది కర్మ సిద్దాంతం ద్వారా వచ్చింది కాదన్నారు. అసలు కర్మ సిద్దాంతం వాస్తవం కాదన్నారు. కులం శ్రమ విభజన ద్వారా వచ్చిందన్నారు. దీనికి మూలాలు వర్ణాలు, వర్గాలు, జాతులు అని గుర్తు చేసారు. మనిషి పుట్టినప్పుడు కులాలు లేవన్నారు. 40 వేల సంవత్సరాల క్రితం ఆధునిక మానవుడు వచ్చాక కులాలు వచ్చాయన్నారు. అయితే లక్ష సంవత్సరాల క్రితం మానవుడు ఉన్నాడని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఐదు వేల సంవత్సరాల క్రితం సింధూ నగరికత వచ్చిందని, ప్రాచీన కాలంలో మానవుడు ఆహార సేకరణతోనే జీవించాడని, అసలు పంటలు లేవన్నారు. అస్సాం, మేఘాలయ, త్రిపుర వంటి రాష్ట్రాల ప్రజలు జపాన్ ప్రజల పోలికలు ఉంటాయన్నారు. ద్రావిడులు ధక్షిణాది రాష్ట్రాల వారని, ఆర్యులు ఇతర ప్రాంతాల నుండి వచ్చారని అన్నారు. వ్యవసాయం తెలిసిన మన దేశ ద్రవిడులను ఆర్యులు బానిసలుగా మార్చారని, తొలి రెండు వర్గాల మధ్య యుద్దాలు జరిగితే ఆయుద్దాల్లో ఓడిపోయిన ద్రవిడులను బానిసలుగా మార్చారని అన్నారు. శ్రమను యుద్దాల్లో ఓడిపోయిన వారిని శూద్రులుగా చిత్రీకరించారని అన్నారు. వర్ణవ్యవస్థలో క్షత్రియ, బ్రాహ్మణ, వైశ్య ,శూద్రులుగా నాలుగా విభాగాలుగా విభజించారని చెప్పారు. పనిముట్లు వాడకం మొదలు పెట్టిన తరువాత ప్రజలు సంచార జీవనం నుండి స్థిర జీవనం ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. హిందు మతం కులాన్ని పుట్టించిందని, ప్రస్తుతం హిందూ మత పాలన సాగుతుందన్నారు. రాజ్యాంగం ప్రకారం కులం, మతం లేకుండా అందరికి సమాన అవకాశాలు సమానత్వం ఇవ్వాలన్నారు. వర్గ పోరాటాలతనే పెట్టుబడిదారులను ఎదుర్కొనవచ్చు అన్నారు. సీపీఐ చరిత్ర ఉద్యమాలు అనే అంశంపై ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని రామారావు మాట్లాడారు దీనికి ఏఐటీయూసీ నాయకులు జి ఏ రామారావు అధ్యక్షత వహించారు చలసాని రామారావు మాట్లాడుతూ కొత్త సైద్దాంతిక పోరాటం జగరాలి దేశంలో కులం, మతం, ప్రాంతాల వారీగా పాలన జరుగుతుందని, దీనిని అరికట్టేందుకు కొత్త శ్కైతాందితిక పోరాటం చెయ్యాల్సి అవసరం వచ్చిందని కమ్యూనిజం సిద్దాంత పత్రిక ఎడిటర్ చలసాని రామరావు పిలుపు నిచ్చారు. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యకర్తల మూడు రోజుల వర్క్షాపు జరుగుతుంది. రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో భాగంగా సిపిఐ వందేళ్ళ ఉద్యమ చరిత్ర అనే అంశంపై రామారావు మాట్లాడారు.

బిజెపి చేస్తోన్న అరాజక పాలనకు కమ్యూనిజమే ప్రత్యామ్నాయం అని ఆయన అన్నారు. వందేళ్ళ ఉద్యమ చరిత్రలో అనేక అనుభవాలు చూసిందన్నారు. పేద ప్రజల రక్షణే ద్వేయంగా కమ్యూనిజం నడుస్తోంన్నారు.

ప్రస్తుత పాలకులపై పోరాడాలంటే ప్రతీ కార్యకర్త సైతాంతిక పోరాటం చెయ్యాలని పిలుపు నిచ్చారు. ఆర్ ఎస్ ఎస్ చరిత్ర దాని పరిణామాలు అనే అంశంపై ప్రొఫెసర్ రాజశేఖర్ మాట్లాడారు ఈ క్లాసుకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కె రాంబాబు అధ్యక్షత వహించారు కె రాజశేఖర్ మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ పుట్టినప్పుడే మాకు కమ్యూనిస్ట్ లు ప్రధాన శత్రువులని చెప్పారని అన్నారు దేశంలో ప్రజలను కులం, మతం పేరుతో విభజించి రాజకీయ లబ్ధికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు ఈ దేశానికి ఆర్ ఎస్ ఎస్ చాలా ప్రమాదకారి అని అన్నారు. ఈ సమావేశములో సీపీఐ నగర కార్యదర్శి వి కొండల రావు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె శ్రీనువాస్, కె జ్యోతి రాజు, చింతల పూడి సునీల్, సప్పు రమణ, టీ త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు సర్వశక్తిమంతులు

కలెక్టర్ రాజకుమారి గణియ



**నంద్యాల (ప్రశ్న న్యూస్ )** జన్మతః స్త్రీలు శక్తివంతులు, సమర్ధవంతులని కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవా సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలిసిన మీడియా విలేకర్లతో కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ మహిళలు ఉన్నతమైన వ్యక్తిత్వంతో పాటు ఆత్మాభిమానం కలిగి ఉంటారన్నారు. మహిళలు సర్వశక్తివంతులని కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగంలో వున్నా, వ్యాపార, రాజకీయ ఇతర రంగాలలో స్థిరపడాలన్నా ఆయా రంగాలలో ఉత్తమ విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. నిర్దేశించిన ఏ చిన్న పనైనా ప్రణాళిక బద్ధంగా నిర్వహించి 100 శాతం విజయం సాధించగలిగే సత్తా వారిలో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి స్త్రీ ఏదైనా రంగంలో పట్టు సాధించాలంటే సంబంధిత అంశంపై లోతైన విశ్లేషణ ఉండడంతో పాటు పదిమందికి స్ఫూర్తినిచ్చే విధంగా ప్రశ్నించే తత్వం కలిగి ఉండాలన్నారు. సమాజంలో స్థిరపడిన మహిళ పారిశ్రామికవేతలు వారు ఎదగడమే కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే రీతిలో ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. నేటి తరం పిల్లలకు కూడా మంచి భవిష్యత్తు ఇవ్వాల్సిన బాధ్యత కూడా స్త్రీలపైనే ఉందని కలెక్టర్ అన్నారు. పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడంతోపాటు ఉన్నత శిఖరాలను అధిరోహించి పదిమందికి స్ఫూర్తిదాయకంగా ఉండేలా విద్యార్థులను ఆడపిల్లలను పెంచగలిగే స్థితికి మహిళలు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మగ పిల్లవాడు, ఆడపిల్ల అనే తారతమ్యం లేకుండా సమాన స్థాయిలో పెంచి ఉత్తమ పౌరులుగా దేశ, రాష్ట్ర భవిష్యత్తులో చక్కటి భాగస్వామ్యం పంచేలా పెంచాలని కలెక్టర్ సూచించారు. కొన్ని సందర్భాలలో మహిళలు అణగద్రొక్కబడి సమస్యలను చెప్పుకోలేని స్థితిలో ఉన్నారని అలాంటి వారికి కూడా సమాజం సహాయం అందించే స్థితిలో ఉండాలన్నారు. లింగ వ్యవస్థతపై చట్టాలు ఉన్నప్పటికీ నిరాశ్రయులైన అనాధ పిల్లలకి సమగ్ర శిశు సంరక్షణ కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయండి: పులి శ్రీనివాసులు



**గుంటూరు (ప్రశ్న న్యూస్ )** కలెక్టర్ కేటాయించిన విధుల మేరకు అందరూ సమన్వయంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం బృందావన్ గార్డెన్స్ లోని ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణంలో శనివారం జరగనున్నజిల్లా మహిళా దినోత్సవ వేడుకల ఏర్పాట్లను డిఆర్డీఏ పిడి విజయలక్ష్మీ, ఐసిడిఎస్ పిడి ఉమాదేవి, మెప్మా పిడి విజయలక్ష్మీ, జిల్లా సరఫరా అధికారి కోమలి పద్మ, జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ జయలక్ష్మీ, జిఎంసి అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు, ఉపా సెల్ పిఓ, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ జిల్లా వేడుకలు గుంటూరు నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణంలో శనివారం ఉదయం జరగనున్నాయన్నారు. వేడుకల నిర్వహణకు శాఖల వారీగా కలెక్టర్ కేటాయించిన విధుల మేరకు ప్రతి అధికారి సమన్వయంతో కృషి చేయాలన్నారు. వేడుకల నిర్వహణలో భాగంగా స్టేజి ఏర్పాటు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం, స్టేజి నిర్వహణ, స్టాల్స్ ఏర్పాటు, జ్ఞాపికలు, స్నాక్స్ వంటి ఏర్పాట్లకు ఆయా శాఖల వారీగా ప్రత్యేకంగా సిబ్బందిని పర్యవేక్షణ కోసం కేటాయించుకోవాలన్నారు. జిఎంసి నుండి హాజరైన వారికి త్రాగునీటి సౌకర్యం, ప్రత్యేక పారిశుధ్య పనులు చేపడతామని తెలిపారు.

## సెలవు రోజుల్లోను పనిచేయనున్న జిఎంసి క్యాష్ కౌంటర్లు కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు (ప్రశ్న న్యూస్ )** 2024 - 25 సంవత్సరము ఆస్తి పన్ను బకాయిలను చెల్లించుటకు మరో 3 వారాలు మాత్రమే గడువు ఉన్నందున పన్ను చెల్లింపుదార్లకు వీలుగా రెండవ శని మరియు ఆదివారాలు శెలవు రోజుల్లో కూడా క్యాష్ కౌంటర్లు యధావిధిగా పనిచేస్తాయని పన్ను బకాయిదార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు తెలియచేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర ప్రజలు ఈ నెలాఖరులోపు తమ ఆస్తి, ఖాళీ స్థల పన్నులు మరియు నీటి పన్నులు పూర్తిగా చెల్లించాలని తెలిపారు. ఏప్రిల్ 1 నుండి పన్ను పై వడ్డీ యధావిధిగా ఉంటుందన్నారు. పన్నులు చెల్లింపునకు కేవలం 3 వారాలే మాత్రమె గడువు ఉన్నందున ఈ నెల 8, 9 శెలవు రోజులైన రెండవ శనివారం , ఆదివారాల్లోను జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంలోని క్యాష్ కౌంటర్ల యందు నగర పాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలం పన్ను, నీటి మీటర్ చార్జీలు, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. పన్ను చెల్లించని మొండి బకాయిదార్లకు ఆస్తుల సీజ్ కు చేయడానికి రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ప్రధానమంత్రి జన ఔషధ మందులను సద్వినియోగం చేసుకోండి

కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల (ప్రశ్న న్యూస్)** ప్రధానమంత్రి జనరిక్ ఔషధ మందుల దుకాణాల ద్వారా తక్కువ ధరకే లభ్యమయ్యే నాణ్యమైన మందులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజకుమారి అన్నారు. కేంద్ర ప్రభుత్వ జన ఔషధ దివస్ సందర్భంగా శుక్రవారం నంద్యాల పట్టణంలోని రైతు నగర్ లోని జనరిక్ మందుల దుకాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రాల ద్వారా తక్కువ ధరకే బ్రాండెడ్ కంపెనీల మందులను అందుబాటులో ఉంచుతుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు అవసరమైన మంచి బ్రాండెడ్ కంపెనీల ద్వారా తయారుచేసిన మందులను జనరిక్ మందుల దుకాణాల్లో ఉంచడం జరుగుతుందన్నారు. సాధారణంగా బిపి, షుగర్ ఉన్నవాళ్లకి ఇతర షాపుల్లో నాలుగైదు వేల రూపాయలు అయ్యే మందులు జనరిక్ మందుల దుకాణంలో అతి తక్కువ ధరకే మందులు లభ్యమవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైద్య విద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ కలెక్టర్ వెంట ఉన్నారు ఉన్నారు.

## అన్న క్యాంటిన్ వద్ద మౌలిక వసతులు చేపట్టండి

- నగర పాలక కమిషనర్




**గుంటూరు (ప్రశ్న న్యూస్ )** నగరంలోని అన్న క్యాంటీన్ల వద్ద మౌలిక వసతుల కల్పన చేపట్టాలని నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం చుట్టగుంట సెంటర్ లోని అన్న క్యాంటీన్ ని జిఎంసి ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్న క్యాంటీన్ల వద్ద లైట్లు, ట్యాప్ లు సక్రమంగా ఉండేలా ఇంజినీరింగ్ అధికారులు, క్యాంటీన్ పరిసరాల్లో పరిశుభ్రంగా ఉండేలా ప్రజారోగ్య అధికారులు ప్రత్యేక దృష్టితో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చుట్టగుంట క్యాంటీన్ వద్ద ఫ్లోర్ కుంగిన ప్రాంతాల్లో మరమత్తు చేయాలని, కాంపౌండ్ వాల్ నిర్మాణం వేగంగా పూర్తి చేయాలన్నారు. అలాగే క్యాంటీన్లకు వస్తున్న పేదవారికి ఎవ్వరికీ ఆహారం అందలేదని ఫిర్యాదు రాకూడదని, అందుకు తగిన విధంగా ఆహారం సరఫరా జరిగేలా అక్షయపాత్ర సిబ్బంది అందించాలన్నారు.

## అధిక లోడు సమస్యకు అదనపు ట్రాన్స్ఫార్మర్ ల నిర్మాణం



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల, గ్రామంలో వ్యాపారస్తులు, ప్రజలు తరచుగా ఎదుర్కొనే సమస్య కరెంటు లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎక్కడైతే లో వోల్టేజ్ వల్ల కరెంటు కోత విధించబడుతుందో అట్టి వార్డులను కరెంటు అధికారులు పరిశీలించి కరెంటు కోత సమస్యను పరిష్కరించాలని అదనపు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగానే ధర్పల్లి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రోడ్డు పక్కన రాజేందర్ గౌడ్ ఎల్ఐసి ఏజెంట్ ఇంటి ఎదురుగా అధికలోడు సమస్యను పరిష్కరించడానికి ట్రాన్స్ఫార్మర్లను గ్రామ అభివృద్ధి కమిటీ సమక్షంలో ఏర్పాటు చేశారు. ఈ కొత్తగా కొత్తగా నిర్మించిన ట్రాన్స్ ఫారాలు ప్రారం బించడాని కి వచ్చి కరెంటు అధికారులు ఈ కార్యక్రమంలో డిచ్పల్లి డి ఈ ఉత్తం, డిచ్ పల్లి ఏ డీ ఈ. జి శ్రీనివాస్, సబ్ ఇంజనీర్ గౌతం, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ బాబురావు, లైన్ మెన్ , అక్తర్, బాబు మనసు, వి డీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ౦91-9030035546



# రూ.16 కోట్ల విలువైన..

## 4 లగ్జరీ ఫ్లాట్‌లను అమ్మేసిన ప్రియాంక చోప్రా.!

బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా జోనస్ ముంబైలోని అంధేరి వెస్ట్‌లో ఉన్న తన నాలుగు లగ్జరీ ఫ్లాట్‌లను రూ. 16.17 కోట్లకు అమ్మేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఇక ప్రియాంక అమ్మిన అపార్ట్‌మెంట్‌లు లోఖండ్‌వాలా కాంప్లెక్స్‌లోని ఒబెరాయ్ స్కై గార్డెన్స్‌లో ఉండగా.. ఇందులో మూడు ఫ్లాట్‌లు 18వ అంతస్తులో, ఒకటి 19వ అంతస్తులో ఉన్నట్లు సమాచారం. ఇక ప్రియంకా చోప్రా మార్చి 03న ఈ ఫ్లాట్‌లను అమ్మినట్లు ఆర్కిటెక్చరల్ డైజెస్ట్ ఇండియా అనే సంస్థ వెల్లడించింది. ముంబైలోని సంపన్నుల కుటుంబం అయిన సచ్‌దేవ కుటుంబ సభ్యులు ఈ ఫ్లాట్‌లను కొనుగోలుచేసినట్లు తెలుస్తుంది. 18వ అంతస్తులో ఉన్న మొదటి మూడు ఫ్లాట్‌లను వరుసగా.. రూ. 3.45 కోట్లు, రూ. 2.85 కోట్లు, రూ. 3.52 కోట్లకు అమ్మిన ప్రియాంక 19వ అంతస్తులో ఫ్లాట్‌ని రూ. 6.35 కోట్లకు అమ్మింది. ఇక ఈ నాలుగు ఫ్లాట్‌లకు సంబంధించి స్టాంప్ డ్యూటీ మొత్తం రూ. 83 లక్షలు చెల్లించినట్లు సమాచారం. బాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలిగిన ప్రియాంక అనంతరం హాలీవుడ్‌కి షిఫ్ట్ అయ్యింది. అయితే హాలీవుడ్ సింగర్ అయిన్ నిక్ జోనస్‌ని 2018లో వివాహం చేసుకున్న అనంతరం అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లోనే సెటిల్ అయ్యింది ప్రియాంక. అయితే తాను అమెరికాలో ఉన్న కూడా ఇండియాలో తన బిజినెస్‌ను అప్పుడప్పుడు చూసుకోవడానికి వస్తూ ఉంటుంది. 2023లో కూడా ప్రియాంక అంధేరిలో ఉన్న తన రెండు పెంట్ హౌజ్‌లతో పాటు ఒక కమర్షియల్ ప్రాపర్టీని రూ. 13 కోట్లకు అమ్మివేసింది. సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం ఈ భామ తెలుగు చిత్రంలో నటిస్తుంది. ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా వస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ ఒడిషాలో జరుపుకుంటుంది.

### డిసెంబర్ నుంచి

## 'దేవర-2'

ఓ వైపు 'వార్ 2'.. మరోవైపు ప్రశాంత్‌నీల్ 'డ్రాగన్'(వర్కింగ్ టైటిల్) సినిమాలతో బిజీబిజీగా ఉన్నారు తారక్. 'వార్ 2' ఈ ఏడాది ద్వితీయార్థంలో విడుదల కానుంది. ఇక ప్రశాంత్‌నీల్ సినిమా అయితే.. విడుదల వచ్చే ఏడాదే.

ఇదిలావుంటే.. ఈ ఏడాది చివరి నుంచి 'దేవర 2'కు కూడా తారక్ డేట్స్ ఇచ్చేశారని ఫిల్మ్ వర్గాల టాక్. అందుకే.. ప్రశాంత్‌నీల్ సినిమాకు సంబంధించిన తన వర్క్ మొత్తాన్ని డిసెంబర్‌లోపు కంప్లీట్ చేయాలనే సంకల్పంతో తారక్ ముందుకెళ్తున్నారట. దీనికి సంబంధించి, ప్రశాంత్‌నీల్‌తో ఒప్పందం కూడా కుదుర్చుకున్నారట. డిసెంబర్‌లోపు 'డ్రాగన్' సినిమాకు సంబంధించిన తన పార్ట్‌ని కంప్లీట్ చేసి, 'దేవర2' సెట్‌లోకి ఎంట్రీ ఇస్తారట ఎన్టీఆర్. ప్రస్తుతం దర్శకుడు కొరటాల శివ 'దేవర 2' స్క్రిప్ట్ వర్క్, ప్రీప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నట్టు తెలుస్తున్నది. డిసెంబర్ కల్లా 'దేవర 2' షూటింగ్ మొదలుపెట్టేందుకు సర్వసన్నాహాలు జరుగుతున్నాయి. ఈ సెకండ్ పార్ట్‌లో కథానాయిక జాన్వీ కపూర్ పాత్ర కీలకంగా ఉంటుందని తెలుస్తున్నది.



### నేను కంఫర్ట్‌గా లేనని చెప్పినా కూడా

## ఫోటోలు తీస్తారా..

**- జర్నలిస్టులపై నటి ఆగ్రహం**

టాలీవుడ్ యువ నటి రుక్సార్ ధిల్లాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. కన్నడ చిత్రం "రన్ ఆంటోని"తో సినీ రంగంలోకి అడుగుపెట్టిన ఈ భామ.. తెలుగులో 'ఆకతాయి' సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈ సినిమా బ్రేక్ ఇవ్వకపోగా.. నాని నటించిన 'కృష్ణార్జున యుద్ధం' సినిమాలో హీరోయిన్‌గా నటించి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించడమే కాకుండా, ఆమె నటనకు విమర్శకుల నుండి సానుకూల స్పందనలు లభించాయి. అనంతరం 'ఏబీసీడీ', 'అశోక వనంలో అర్జున కళ్యాణం' సినిమాల్లో నటించి ప్రేక్షకులను అలరించింది ఈ భామ. అయితే రుక్సార్ ధిల్లాన్ నటిస్తున్న తాజా చిత్రం దిల్ రూబా రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాలో కిరణ్ అబ్బవరం కథానాయకుడిగా నటిస్తుండగా.. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నాడు. గురువారం ఈ సినిమా ట్రైలర్ లాంఛ్ వేడుకను నిర్వహించారు మేకర్స్. అయితే ఈ వేడుకలో కొందరు జర్నలిస్ట్‌లు చేసిన పని రుక్సార్‌కి ఆగ్రహం తెప్పించింది."తన అసౌకర్యాన్ని పట్టించుకోకుండా కొందరు జర్నలిస్ట్‌లు ఫోటోలు తీస్తూనే ఉన్నారని విమర్శించింది. నేను కంఫర్ట్‌గా లేనని చెప్పినా కూడా ఫోటోలు తీస్తారా? అంటూ జర్నలిస్ట్‌లను ప్రశ్నించింది. ప్రేమతో కూడా చెప్పాను ఫోటోలు తీయవద్దు నేను కంఫర్ట్‌గా లేనని అయిన కూడా వినట్లేదు. నేను పేర్లు చెప్పలేను కానీ ఇంకోసారి ఇలా చేయకండంటూ" రుక్సార్ చెప్పుకొచ్చింది.





## 'రాబిన్‌హుడ్'తో ఆటపాట

'రొమాంటిక్' 'రంగ రంగ వైభవంగా' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది కేతికా శర్మ. తెలుగులో ఈ భామ మంచి బ్రేక్‌కోసం ఎదురుచూస్తున్నది. తాజాగా ఈ సొగసరి నితిన్ 'రాబిన్‌హుడ్' చిత్రంలో ఓ ప్రత్యేక గీతంలో నర్తించనుంది. వెంకీ కుడుముల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్నది. ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలోని మూడో గీతాన్ని ఈ నెల 10న రిలీజ్ చేయబోతున్నారు. ఈ పాటలో కేతికా శర్మ అల్ట్రా గ్లామరస్ అవతార్‌లో కనిపిస్తుందని, జీవీ ప్రకాష్ కుమార్ బాణీ హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ తెలిపారు. హీస్ట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా 'రాబిన్‌హుడ్' చిత్రాన్ని తెరకెక్కించారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలకు మంచి స్పందన లభిస్తున్నదని, మ్యూజికల్‌గా ఈ సినిమా అందరిని అలరిస్తుందని చిత్రబృందం పేర్కొంది. శ్రీలీల, రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, రచన-దర్శకత్వం: వెంకీ కుడుముల.

## న్యాయవాది చెర్ల ఆనంద్ మృతి బాధాకరం

**- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు : ఏనుగు మనోహర్ రెడ్డి**



**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లికి చెందిన సీనియర్ న్యాయవాది చెర్ల ఆనంద్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిన నేపథ్యంలో గురువారం వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, న్యాయవాది ఆనంద్ మృతి చాలా బాధాకరమని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మాజీ సర్పంచ్ పండుగ తిరుపతి,యామ తిరుపతి, శీలం విజయ్ యాదవ్ తదితరులున్నారు.

## ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

**మాజీ మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ.**



**మంథని ( ప్రశ్న న్యూస్)** నేటి సమాజంలో మహిళల పాత్ర అనిర్వచనీయం. ఒకప్పుడు ఇంటికే పరిమితమైన మహిళలు నేడు దేశ ప్రగతిలో పాలుపంచుకోవడం అభినందనీయం. ఈ రోజుల్లో ప్రతి ర ంగాల్లో మహిళలు ఏ విధంగా రాణిస్తున్నారో చూస్తున్నాం. ఈరోజు భారతదేశ మొదటి పౌరురాలు ఒక మహిళ. రాజకీయాల్లో సైతం మహిళలకు రిజర్వేషన్లను కల్పిస్తూ వారికి పురుషులతో పాటు సమాన అవకాశాలను కల్పించే దిశగా ప్రభుత్వాలు పాటుపడాలి. మహిళల అభ్యున్నతికి పౌరపాటున అందించే విధంగా స్వయం సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసి వారి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలి.

## ఎమ్మెల్సీ ఓటర్లలో మార్పు వచ్చింది

**ప్రలోభాలకి లొంగకుండా ఓటు వేశారు**

**విజయ్ కుమార్ నారమళ్ళ జర్నలిస్ట్**



**మంథని ( ప్రశ్న న్యూస్)** బరిలో హేమాహేమీలు, డబ్బుల పంపిణీ, ఏరులై పారిన మద్యం, ఉత్కంఠ ఫలితాలు, నాలుగు ఉమ్మడి జిల్లాల్లో, జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు, వాటి ఫలితాలు ఎలా ఉన్నా, గెలుపు ఎవరిని వరించినా, అందరి దృష్టిని ఆకర్షించిన బహుజన బిడ్డ, ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ, అతి స్వల్ప తేడాతో విజయం సాధించలేకపోయారు, అనే మాట కంటే నైతికంగా విజయం సాధించిన వ్యక్తి ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించిన వ్యక్తి, తన ప్రొఫెసర్ పదవికి రాజీనామా చేసి, ప్రజాసేవ చేద్దామని ఎన్నికల్లో పోటీ చేశారు, ఇంకోవైపు ,అధికారంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి, మరోకరు బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి, అంగ బలం, ఆర్థిక బలం ఉన్న వీరిద్దరితో సమానంగా పోటీ పడ్డాడు..ఒక్క పైసా పంచకుండా, గెలిస్తే నిరుద్యోగులకు తను ఏం చేస్తాడో మాత్రమే చెప్తూ, ప్రచారం నిర్వహించారు, బీసీ నినాదంతో, తన విద్యార్థులను, పట్టభద్రులను, నమ్ముకుని పోటీ చేశారు, అరవై వేల పైచిలుకు ఓట్లను సాధించుకోగలిగారు, ఐదు నెలల క్రితం ప్రసన్న హరికృష్ణ అంటే ఎవరికి తెలియదు, ఇప్పుడు నాలుగు ఉమ్మడి జిల్లాల్లో, ప్రతి విద్యావంతుడికి తెలిసిన పేరు, ఫలితాలు ఎలా ఉన్నా, పట్టభద్రుల, ప్రజల పక్షాన, సమస్యల కోసం పోరాడుతానని అంటున్నారు, నోటుకు ఓటు, అసత్యమని, ఓటర్లలో నిజాయితీపరులు ఉన్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో తేలిందని, ఓటమిని చిరునవ్వుతో స్వాగతిస్తూ, కన్నీరు పెట్టకుండా హుందాగా వ్యవహరించిన ప్రసన్న హరికృష్ణ, రాబోయే రోజుల్లో మన రాష్ట్రానికి ఒక మంచి నాయకుడు అవుతాడని, పట్టబదులు ఆశాభావం వ్యక్తపరిచారు

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా

# గీతే మహేష్ బాబా సాహెబ్

**- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా అఖిల్ మహాజన్ బదిలీ**




**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** తెలంగాణలో 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.బదిలీ అయిన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ ఇద్దరు ఐజీలు ఇద్దరు డిఐజీలు ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలు ఉన్నారు. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి శుక్రవారం మధ్యా హ్నం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు. ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీ లకు సైతం స్థాన చలనం కల్పించింది ప్రభుత్వం. మిగిలిన 14 మంది ఎస్పీలు బదిలీ అయ్యారు.కాగా రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన ఎస్పీగా గీతే మహేష్ బాబా సాహెబ్ రానున్నారు. ప్రస్తుతం జిల్లా ఎస్పీగా ఉన్న అఖిల్ మహాజన్ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీగా బదిలీపై వెళ్లనున్నారు.



## జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీ

**హైదరాబాద్( ప్రశ్న న్యూస్ )** సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సుమారు అరగంటకు పైగా వీరి మధ్య పలు అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీపై ప్రభుత్వ వర్గాలలో ఆసక్తికర

# జనరిక్ మందులు కొనండి, సొమ్ము ఆదా చేసుకోండి






**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** దేశంలో పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆసరాగా ఉన్న "ప్రధానమంత్రి భారతీయ జన్ ఔషధీ పరియోజన కేంద్రాలు". ఈ స్కీములో భాగంగా పిఎం జన్ ఔషదీ దివాస్ కార్యక్రమం మార్చి 1 నుండి 7 వరకు అన్ని రాష్ట్రాలలో అన్ని కేంద్రాలలో ఒక ఉత్సాహంగా జరుపుకుంటున్న తరుణంలో గోపురమణారెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కన్వీనర్ మాజీ సైనికుల విభాగం,జన్ ఔషధీ కేంద్రాల నిర్వహకులు పిఎం జన ఔషధీ దివాస్ ఏడవ వార్షికోత్సవ ముగింపు కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ కార్యక్రమంలో పాల్గొని జన్ ఔషధి గురించి జన ఔషధీ గురించి లాభాలు, ఎంత తక్కువ రేటుకు వచ్చేది వివరించడం జరిగింది. డబ్బులు లేక మందులు కొనలేని పరిస్థితులలో ఉండే పేద ప్రజలకి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేవుడు లాంటి వాడు ఈ స్కీమును దేశమంతటా విస్తృతంగా కేంద్రాలు ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు ప్రజల ధనాన్ని వృధా కాకుండా.కాపాడడం జరిగింది పేరుగాంచిన (బ్రాండెడ్) మందులతో సమానంగా నాణ్యత కలిగిన మందులు బహిరంగ మార్కెట్లో 50 నుండి 90% తక్కువ ధరలకు కేంద్రాలలో లభ్యం అవుతున్నాయి.ఇప్పటికే దేశంలో ఉన్న కోట్లాదిమంది జన్ ఔషధీ కేంద్రాల ద్వారా లబ్ది పొందుతున్నారని తెలుపడం జరిగింది.అలాగే పిఎం నరేంద్ర మోడీ ఆయుష్మాన్ భారత్ స్కీమ్ తీసుకొచ్చి లక్షలాది మందికి చికిత్స చేయిస్తున్నారు. భవిష్యత్తులో ఇంకా జన ఔషధీ కేంద్రాలు ఏర్పాటు చేసి, హైదరాబాదులో ఉండే ఐడిపిఎల్ కంపెనీని మళ్లీ పునర్ ప్రారంభించి ఇక్కడే మందులు తయారయ్యే విధంగా ప్రయత్నం చేస్తానని పార్లమెంట్ సభ్యులు రాజేందర్ హామీ ఇవ్వడం జరిగింది.ఐడిపిఎల్ లో తయారైన మందులు అతి త్వరలో ఈ చుట్టుపక్కల ప్రాంతాలకు అందుబాటులోకి వస్తాయని తెలియజేశారు. హైదరాబాద్ డిఎంహెచ్వో అధికారి వెంకట్ మాట్లాడుతూ "జనరిక్ మందులు వాడండి డబ్బులు ఆదా చేసుకోండి" నినాదంతో ముందుకు వెళ్తాము ఎన్డీయే ప్రభుత్వం ఉద్యోగులందరికీ, డాక్టర్లు అందరికీ సూచనలు ఇస్తాము జన ఔషధి గురించి విస్తారంగా అవగాహన కల్పించాల్సిన,డాక్టర్స్ మందులు రాసేటప్పుడు జనరిక్ పేరు మీద మందులు రాయాలని సూచనలు చేస్తామని తెలియజేశారు. పీఎం జన్ ఔషధ కేంద్రాల నిర్వహకులు గోపు రమణారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికి దాదాపు 30 జన్ ఔషధ కేంద్రాలు ఏర్పాటు చేసి లక్షలాది లబ్ధిదారులని (బెనిఫిషర్స్)తయారు చేస్తామని అలాగే కోట్లాది రూపాయల డబ్బులు ఆదా కలిగేటట్టు వారికి పరోక్షంగా సహాయ పడుతున్నామని, అలాగే మేము నిరంతరము పిఎం జన ఔషధీ పథకం ప్రజల్లోకి తీసుకెళ్లే ఆలోచన చేస్తున్నామని. అదిగాక ఎంపీ సభ సమావేశాల్లో కూడ జన ఔషధ గురించి విస్తృతంగా చర్చ జరగాలని, ప్రజలకి అర్థమైయ్యేలా వివరించాలని గోపురమన రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజలు మందులు కొనుక్కున్నప్పుడు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని వారు ప్రతి ఒక్కరూ నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలుపుతున్నారు. గోపు రమణారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను జన ఔషధిలో తెలంగాణ రాష్ట్రంలోని అత్యధికముగా మందులు అమ్మినందుకు గాను కేంద్ర ప్రభుత్వము పీఎంబీఐ సమస్త గోపు రమణారెడ్డి,గోపు లక్ష్మీ . పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ చేతుల మీదుగా మెమెంటో అందజేశారు. ఎంపీ ఈటెల రాజేందర్ తిరుమలగిరి 3022 కేంద్రన్ని సందర్శించి పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈటెల మాట్లాడుతూ తప్పకుండా అమలు చేస్తామని అన్ని మందులు అందే విధంగా ప్రయత్నం చేస్తామని స్ట్రిప్ మీద ముద్రించబడిన చిన్న అక్షరాల బదులు పెద్దగా ఉంటే బాగుంటదని గోపు లక్ష్మి సూచన చేయటం ద్వారా దానికి సానుకూలంగా స్పందించడం ఎంపి.సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సివిల్




సభ్యులు నర్మదా మల్లికార్జున మాట్లాడుతూ మహిళలందరూ కూడా ఒక్క రూపాయికి ఒక్క ప్యాడ్ దొరకటం చాలా సంతోషకరం మహిళలు అందరు కూడా సానిటరీ ఫ్యాట్స్ జన్ ఔషధ కేంద్రంలో కొనుక్కొని డబ్బులు ఆదా చేసుకోవాలని ఆరోగ్యం సురక్షితంగా ఉండాలని దాదాపుగా దగ్గరలో వివిధ రకాలైన మందులు చిన్న ఔషధీ కేంద్రాలలో దొరుకుతున్నాయని అవి అందుబాటులో ఉండి దగ్గర ఉన్న వాళ్ళందరూ కూడా తిరుమలగిరి బ్రాంచ్ లో లభిస్తున్నాయి మందులు కొనుక్కొని డబ్బులు ఆదా చేసుకోవాలని నర్మదా మల్లికార్జున్ పేర్కొన్నారు.

అనంతరం కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్ కి ఎంపీ ఈటెల రాజేందర్ మూమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ వెంకట, బిజెపి సీనియర్ నాయకులు, కెప్టెన్ అవ దేశ్ మిశ్రా, డి కేసింగ్, కార్యకర్తలు,అభిమానులు, నర్సులు,జన ఔషధి సమస్త సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. బోర్డులో మహిళా దినోత్సవం వేడుకలు: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ గా ఎన్నికైన సందర్భంగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన ఎంపీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు నామినేటెడ్ సభ్యులు నర్మదా మల్లికార్జున్. అనంతరం కంటోన్మెంట్ బోర్డ్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని అందరికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కంటోన్మెంట్ లోని చిన్నతోకట లోని రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన కుటుంబాలను పరామర్శించి వారికి తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ సిఇవో మధుకర్ నాయక్, కార్యాలయ సూపరింటెండెంట్ హాని, రేవతి, ప్రియా, సరిత, విజయ రామరాజు,పిట్ల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు రాష్ట్ర వర్క్ షాప్ ను జయప్రదం చేయండి

**- సిఐటి యు ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్**

**కర్నూలు (ప్రశ్న న్యూస్)** కర్నూల్ జిల్లా సిఐటియు ఓల్డ్ సిటీ కమిటీ సమావేశం సిఐటియు నగర అధ్యక్షులు అబ్దుల్ దేశాయ్ అధ్యక్షతన సుర్జిత్ భవన్ లో జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్ దేశాయ్,సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయరామాంజనేయులు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల ఒక దుర్మార్గమైన వైఖరిని కలిగి ఉన్నాయని దానిలోని భాగంగానే కార్మిక చట్టాలను తగ్గిస్తూ కార్మిక కోడ్లను అమలు చేయడానికి పూనుకున్నాయని తెలిపారు, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన వీరు రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ కి పూల మాలలు వేసి రోజురోజుకు రాజ్యాంగాన్ని తూట్లుపొడుస్తూ దేశం కోసం ధర్మం కోసం అని అబద్ధాలు చెబుతూ నమ్మి ఓట్లు వేసి గెలిపించిన కార్మికులను ప్రజలపై బాహుబలి సినిమాలో కట్టప్ప పాత్ర బిజెపి దాన్ని బలపరుస్తున్న ప్రభుత్వాలు, పార్టీలు అమలు చేయడం బాధాకరమని అన్నారు, దేశంలో 80 శాతం హిందువులమని ఈ దేశం మనదని, కార్మికులను ఐక్యం కాకుండా చేసి కులాల రిజర్వేషన్లను నిర్వీర్యం చేస్తూ వారి మధ్య గొడవలు సృష్టిస్తున్నారని విమర్శించారు,దేశ కార్మికులు బ్రిటిష్ కాలం నాటి నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను చట్టబద్ధం చేసినరాజ్యాంగాన్ని అమలు చేయకుండా దేశ సంపదను అదాని అంబానీలకు అప్పనంగా అప్పచెప్పుతూ కార్మికుల కష్టార్జితం ద్వారా సంపాదించుకున్న ప్రభుత్వ సంస్థలను రోజురోజు కార్పొరేట్లకు అప్పచెప్పుతూ పేరుకు మాత్రమే మేకిన్ ఇండియా మేడిన్ ఇండియా అని ప్రచారం చేస్తూ విదేశీ వస్తువులను దిగుమతి చేసుకోవడానికి అమెరికాకు సాగిలపడడం సిగ్గుచేటు అన్నారు, ఇక్కడ ఉపాధి దొరకక చాలామంది కార్మికులకు అమెరికాలో ఉద్యోగాలు చేయడానికి వెళ్లిన వారిని ట్రంపు మన వారిని అవమాన పరుస్తూ బేడీలు వేసి ఇండియాకు పంపించడం చూస్తూనే చూడనట్టు నటిస్తున్న మోడీని దేశానికి ప్రధానిగా ఎన్నిక కావడం దేశ ప్రజల దౌర్భాగ్యం అని ఆయన గుర్తు చేశారు, ఇప్పటికే ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పనిచేసిన




కార్మికులకు ఉన్న హక్కులు అమలు చేయకపోగా ఎనిమిది గంటల పని విధానాన్ని నిర్వీర్యం చేస్తూ ఒకాయన వారానికి 70 గంటలు పని చేయాలి అంటే, మరొక ఆయన 90 గంటలు చెయ్యాలని, మనుషులను యంత్రాలుగా లెక్కగడుతున్న వారికి పోరాటాల ద్వారానే సరైన బుద్ధి చెబుతామని ఆయన అన్నారు, అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు సరైన జీతము పీఎఫ్ ఈఎస్ఐ పని భద్రత చట్టాలు అమలు కాకపోవడం మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో డూయింగ్అఫ్ బిజినెస్ అని, ఇప్పుడు స్పీడ్ ఆఫ్ బిజినెస్ అని చెబుతూనే ఇంటింటికి పారిశ్రామికవేత్తను తయారు చేస్తానని ఉత్తుత్తి అబద్ధపు మాటలు ప్రకటిస్తూ రాష్ట్రాన్ని కార్మికులను ప్రజలను అధోగతి పాలు చేయడానికి బిజెపికి దాసోహం చేస్తున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు అధికారంలోనికి రావడం ఆంధ్ర రాష్ట్ర ప్రజల దురదృష్టమని గుర్తు చేశారు, దేశ నిర్మాణంలో కీలక పాత్ర వహిస్తున్న కార్మికుల హక్కులు చట్టాలు అమలు చేయాలని ఏప్రిల్ లో జరిగే రాష్ట్ర వర్క్ షాప్ లో చర్చిస్తామని, కార్మికులు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో సిఐటియు నగర నాయకులు రామకృష్ణ, మైముద్, సోలమనురాజు, నాగరాజు, కుమార్, ఈశ్వర్, సుధాకర్ మాసుం, అయ్యన్న, మద్దిలేటి, యాకోబ్, షేక్ష, రాజేంద్రబాబు, ప్రకాష్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రీడలతోపాటు

# శరీర దృఢత్వం కూడా ముఖ్యం

**- వైవిబి రాజేంద్రప్రసాద్.**

**పెనమలూరు (ప్రశ్న న్యూస్ )** గంగూరు గ్రామంలో సిద్దు వగలగని, సమతా వగలగని వార్ల ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభిస్తున్న రితమిక్ .స్పోర్ట్స్ అండ్ ఫిట్నెస్ క్లబ్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన రాజేంద్రప్రసాద్. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువతకు క్రీడలతోపాటు శరీర దృఢత్వం కూడా చాలా ముఖ్యమని, మనం ఆరోగ్యంగా ఉంటేనే ఏ పనినైనా సాధించడానికి అవకాశం ఉంటుందని, దానిలో భాగంగానే స్పోర్ట్స్ సెంటర్లు మరియు జిమ్ లు ఏర్పాటు చేయడం మంచి పరిణామమని ఈరోజు నూతనంగా గంగూరులో ప్రారంభిస్తున్న టువంటి రిధమిక్ స్పోర్ట్స్ అండ్ ఫిట్నెస్ క్లబ్ ను ప్రారంభిస్తున్న ప్రొప్రేటర్లు సిద్దు మరియు సమతా ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని రాజేంద్రప్రసాద్ అన్నారు.

ఈ కార్యక్రమంలో తెదేపా మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి అబ్దుల్ సగిర్, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి కుప్పాల వెంకటసుబ్బయ్య (కడప), అబ్దుల్ జహీర్, అబ్దుల్ బాజీ తదితరులు పాల్గొన్నారు



# అనువంశీక ఆయుర్వేద వైద్యుడు అరెస్ట్

**ఆయుర్వేద వైద్యం పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న వైనం**

**గ్రామాల్లో వైద్యం చేసే అనుమానిత వ్యక్తుల సమాచారం పోలీసులకు అందించండి: డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి**





**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** ఆయుర్వేద వైద్యం పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రనికి చెందిన అజయ్ అనే వ్యక్తి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో మోటర్ సైకిల్ పై సంచరిస్తూ, పలు జిల్లాల్లోని గ్రామాలలోని అనారోగ్యానికి గురైన అమాయకమైన ప్రజల వద్దకు వెళ్లి వారికి ఉన్నటువంటి పక్షవాతం, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నాయని చెప్తూ ఆయుర్వేద వైద్య చికిత్స చేసి తగ్గిస్తాంటూ నమ్మించి ఆయుర్వేద వైద్య కోసం వారివద్ద నుండి పెద్ద మొత్తంలో 10వేల నుండి 50 వేల వరకు డబ్బులు వసూలు చేసి, మళ్ళీ వచ్చి వైద్యం చేస్తా అంటూ నమ్మించి అక్కడి నుండి వెళ్లి పోయి అమాయకమైన ప్రజలను మోసం చేస్తుండవాడు. తెలుగు రాష్ట్రాలలో అనంతపూర్, మహబూబ్ నగర్ , నారాయణఖేడ్, రంగారెడ్డి, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలోని వివిధ గ్రామాల్లో నిందితుడు సంచరిస్తూ, అమాయకమైన ప్రజలను ఆయుర్వేద వైద్యం పేరుతో మోసాలకు పాల్పడుతుండే వాడు అదేవిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ పట్టణ పరిదిలోని శాత్రాజు పల్లి, ముస్తాబాద్ మండల పరిధిలోని బద్నకల్, వెంకట్రావుపల్లి, గంభీరావుపేట్ మండలం లోని లింగాన్నపేట గ్రామనికి చెందిన కొడిమోజు లక్ష్మి ప్రభాకర్ వద్దకు తేది: 12-11-2024 రోజున నిందితుడు వెళ్లి ఆమె భర్తకి పక్షపాతం ఉన్నదని తెలుసుకొని ఆమె ఇంటికి వెళ్లి ఆమెకి లేనిపోని మాయ మాటలు చెప్పి నీ భర్తకి పక్షపాతం నయం చేస్తా అని, నమ్మించి ఆమె దగ్గర నుండి 20 వేల రూపాయలు ఫోన్ పే చేయించుకొని ఆమె వద్ద ఉన్న కొత్త దుబాయి దుప్పటను తీసుకొని మళ్ళీ వస్తా ఇంకా కొన్ని మందులు తెస్తా అని నమ్మించి అక్కడి నుండి వెళ్లి పోయినాడు. ఇలా వివిధ గ్రామాలలోని ప్రజలను నమ్మించి మొత్తం సుమారుగా 5 నుండి 6 లక్షల రూపాయలను మోసం చేసి మళ్ళీ ఎవరైనైన మోసం చేయడానికి ఉన్నరా అని గంభీరావుపేటలో తిరుగుచుండా పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా పోలీసు వారికి అనుమానం వచ్చి పట్టుకొని విచారించగా తెలంగాణ రాష్టంలో సుమారుగా 50 మందికి పైగా మోసం చేసాడని నిందితుడు ఒప్పుకొనగా నిందితుడిని రిమాండ్ కి తరలించడం జరిగిందని డిఎస్పీ తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యం ప్రదర్శించిన ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బంది ఏ ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి, పిసి శ్రీనాథ్ లను డిఎస్పీ అభినందించారు.

# సెక్యూరిటీ గార్డులకు రక్షణ కరువు

**నెలల తరబడి అందని జీతాలు**

**బకాయిలు వెంటనే చెల్లించాలి**

**టియుసిఐ డిమాండ్**



**అమరావతి (ప్రశ్న న్యూస్ )** ఇటీవల కాలంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్న రంగం సెక్యూరిటీ ఏజెన్సీల ద్వారా గార్డుల ఉద్యోగాలు మాత్రమే. పెళ్లైనా, పేరంటమైనా, అన్ని శుభ, అశుభ కార్యక్రమాలకు, కంపెనీలో, కళాశాలలో ఒకటేమిటి ఎక్కడైనా అవకాశం ఉన్న ఉద్యోగం సెక్యూరిటీ గార్డులు. ఉన్నత విద్యావంతులు సైతం ప్రభుత్వ ఉద్యోగాలు రాకా, ప్రైవేటు కంపెనీల్లో అవకాశాలు లేక సెక్యూరిటీ గార్డులుగా చేరిపోతున్నారు. 10వేలు నుంచి 20వేలు వరకు ప్రతి నెల ఆదాయం సమకూర్చుకోగలుగుతున్నారు. వివిధ కంపెనీలు, కళాశాలల యాజమాన్యం సెక్యూరిటీ ఏజెన్సీల ద్వారా గార్డులను రిక్రూట్మెంట్ చేసుకుంటున్నారు. విద్యార్హత, వయస్సు మాత్రమే కొలమానంగా చూస్తున్నారు. క్రమశిక్షణ, నేరచరిత్ర లేదని పోలీసు శాఖ ద్వారా ఆమోదపత్రం పొందవలసి ఉంటుంది. ప్రతిచోట సిసి కెమెరాలతో పాటు రక్షణ కవచంగా, నిరంతరం నిఘా నిర్వహించేది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు. అందరికి రక్షణ కల్పించే వీరికి రక్షణ కరువుగా ఉంది. పని ప్రదేశాల్లో మహిళలు మరింత దయనీయమైన పరిస్థితులు ఏదుర్కొంటున్నారు. చాలి చాలని జీతాలు అందుకోవలసి వస్తుంది. అవి కూడా సక్రమంగా నెలవారీ అందటం లేదు. ఇల్లు గడవక, పిల్లల చదువుకు, కుటుంబ పోషణకు, ఆడపిల్ల పెళ్లి ఖర్చులు అవసరాల కోసం సెక్యూరిటీ గార్డుల అవతారం ఎత్తిన వృద్ధులు, మహిళలు, యువతి, యవకులు చాలా మంది ఉన్నారు. వారు విధులు నిర్వహించే సంస్థల్లో, పని ప్రదేశాల్లో చోరీలు, హత్యలు, అసాంఘీక కార్యక్రమాలు ఏమీ జరిగిన ముందు బలైయ్యేది సెక్యూరిటీ గార్డులే. ముందు నుయ్యి, వెనుక గోయ్యిలాగా వారి పరిస్థితి ఉంది. పొట్టకూటి కోసం తిప్పలు తప్పటం లేదు. లేదంటే ఆధుకునే నాథుడు కరువయ్యే. అన్నమో రామచంద్రుడా అంటూ చేయకతప్పటం లేదు. వేరే గత్యంతరం కూడా కానరాని పరిస్థితిలో సెక్యూరిటీ గార్డులుగా దినదిన గండం, నూరేళ్ల ఆయుష్ గా బతికీడుస్తున్నారు.

ఇదిలా ఉండగా ఏజెన్సీలు సక్రమంగా జీతాలు అందించటం లేదు. ఏజెన్సీ కమిషన్ల నొక్కుడు కూడా అధికంగా ఉంది. నిర్వహణ సంస్థలు సెక్యూరిటీ గార్డులకు ఇచ్చే కాంట్రాక్టు ఒకలా ఉంటుంది. గార్డులకు జీతాలు చెల్లింపులు మరింత తగ్గింపుగా ఉంటాయి. ఉదాహరణకు మచిలీపట్నం మెడికల్ కళాశాలలో 20 మంది సెక్యూరిటీ గార్డులు పని చేస్తున్నారు. వారికి కళాశాల కాంటాక్ట్ పద్ధతిలో చెల్లింపులు కనీసం 15 వేలు చోప్పున చెల్లిస్తారు. కానీ గార్డులకు కేవలం 10వేలు మాత్రమే చెల్లిస్తారు. ఒక్కొక్క సెక్యూరిటీ గార్డు నుంచి నెలవారీ 5 వేలు కమిషన్ కార్తికేయ ఏజెన్సీ మినహాయించుకుంటుంది. అంతేకాక పిఎఫ్, ఈఎస్ ఐ కటింగ్ చేసి ఆయా సంస్థలకు గార్డుల పేరు మీదా చెల్లించాల్సి ఉంటుంది. ఆ చెల్లింపులు వందల్లో ఉంటాయి. గార్డుల జీతాల్లో మాత్రమే వేలల్లో కటింగ్ చేస్తారు. సెక్యూరిటీ గార్డుల దోపిడీ యద్ధేశ్యగా సాగుతుంది. ఏజెన్సీ నిర్వహాకుల వ్యాపారం లాభసాటిగా సాగుతుంది. కాంటాక్ట్ వివిధ సంస్థల నుంచి రాబట్టుకునే వరకే ఏజెన్సీ గొప్పతనం. ఆ తరువాత నిరుద్యోగులు శ్రమదోపిడీకి బలికావలసిందే. అయిన తప్పదు బతుకుదెరువు కోసం చేయకతప్పని పరిస్థితి. మచిలీపట్నం మెడికల్ కళాశాల కార్తికేయ ఏజెన్సీ సంబంధిత సెక్యూరిటీ గార్డులకు అయిదు నెలలుగా అసలు జీతాలే చెల్లించటం లేదు. కళశాల యాజమాన్యం అడిగితే ఏజెన్సీకి చెల్లించామంటారు. ఏజెన్సీ వారు కళాశాల నుంచి నిధులు అందలేదంటారు. ఏదురు పెట్టుబడి పెడుతూ, కుటుంబ పోషణకు అప్పుల పాలౌతు సెక్యూరిటీ గార్డులు జీతాల కోసం అయిదు నెలలుగా వెయ్యి కళ్లతో ఏదురు చూస్తున్నారు. కానీ ఆరో నెల వచ్చిన జీతాలు రాని పరిస్థితి. ఈ సమాచారం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) రాష్ట్ర కమిటీ కి తెలియజేశారు. ఈ మేరకు గార్డుల పరిస్థితి పరిశీలించగా కడుదయనీయంగా, హృదయవిదారకంగా వారి కుటుంబ పరిస్థితులు ఉన్నాయని వెలుగులోకి వచ్చాయి. త క్షణమే మచిలీపట్నం మెడికల్ కళాశాల సెక్యూరిటీ గార్డులకు కార్తికేయ సెక్యూరిటీ ఏజెన్సీ తక్షణమే బకాయిలు చెల్లించాలని టియుసిఐ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మరీదు ప్రసాద్ బాబు డిమాండ్ చేస్తున్నారు.

# పిల్లల ఒంటి పై గాయాలు,

# పీటి సార్ గయాబ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సమాజంలో పేదవాడు అంటే అందరికీ చులకన భావం.కానీ అదే నిరుపేద కాయకష్టం చేసి ఆ కుటుంబాన్ని పోషిస్తూ, పిల్లల బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు తన వల్లు హూనం చేసుకుంటూ సంపాదిస్తు ఆ కుటుంబాన్ని వడ్డుకు లాగుతాడు.ఆర్థిక ఇబ్బందులు వల్ల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేరుస్తే, అక్కడి ఉపాధ్యాయులు విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం పాఠాలు చెప్పాలే గాని, వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం,ఆ పసి కూనలపై చెయ్యి చేసుకోవడం సరైన విధానం కాదు.నిన్న శుక్రవారం రాచకొండ కమిషనరేట్ కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో "కీసర ప్రభుత్వ పాఠశాలలో పది మంది విద్యార్థులను విద్యుత్ తీగతో చితక బాదిన సంఘటన వెలుగులోకి వచ్చింది.కీసర పాఠశాలలో పీటి సార్ గా విధులు నిర్వహిస్తున్న ఆనంద్. ఆరోగ్యం బాగోలేదని పాఠశాల ఆవరణలో కూర్చున్న చరన్య, అర్చనను కరెంట్ వైర్ తో చితక బాదిన పిటి మాస్టర్ ఆనంద్.ఇదే తరహాలో మరో నాలుగు విద్యార్థులు పాఠశాలలో మరో ఉపాధ్యారాలితో మాట్లాడుతుంటే సిగమెత్తిన పోతురాజుల వలే పిల్లలు పై విద్యుత్ తీగతో దండయాత్ర చేశాడు ఈ ఘనుడు. విద్యార్థులకు క్రీడలు శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధి చాలా అవసరం.అలాగే వారి మానసిక ఒత్తిడిని కూడా క్రీడలు దూరం చేస్తాయి. అదిగాక శారీరక దృఢత్వాన్ని పెంచుతాయి. సామాజిక నైపుణ్యాలను పెంపొందించే





విధంగా తోడ్పడుతుంది. అలాగే ఆత్మవిశ్వాసం కూడా క్రీడలు వల్ల పెరుగుతుంది. ఆటలు వల్ల ఇన్ని లాభాలు ఉన్నాయని విద్యార్థులకు వివరించాల్సిన టిచరే, చర్మం ఊడెల గాయపరుస్తే ఆ పసి హృదయాలు అల్లాడి పోవ అంటూ నిలదీశారు విద్యార్థులతల్లిదండ్రులు.ఆడ పిల్లలు అని కూడా చూడకుండా చితకబాదిన టిచర్ ని వెంటనే విధుల నుంచి తొలగించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. మొత్తం విద్యార్థులు ఎనిమిదో తరగతి చదువుతున్న ప్రణతి, వైశాలి ,కావ్య, నవ్య, చరన్య, అర్చన, బ్లేస్సి, కిర్తనలను విపరీతంగా చితకబాదిన టిచర్ పై చర్యలు తీసుకోకపోతే డిఇఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.ప్రస్తుతం సమాజంలో కార్పొరేట్ స్కూల్స్ లో చోటు చేసుకుంటున్న సంఘటనలు గురించి మనకు తెల్సిందే. కానీ అభం శుభం తెలియని పేద నిరుపేదల కుటుంబానికి చెందిన సరస్వతి కుసుమాలను కూడా ప్రభుత్వ పాఠశాలలో వదలని సైకో టిచర్లు. ఉపాధ్యాయుల అంతర్గత సమస్యలు పిల్లల పాలిట శాపంగా మారిందని మానసిక నిపుణులు అంటున్నారు.

# మానవత్వం మంటగలిసిన వేళ

**స్ఫూర్తిని కలిగించిన జర్నలిస్టులకు ప్రశంసలు**



**ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్)** మారుతున్న కాలంతో పాటు మనుషులలో మానవత్వం కూడా కనుమరుగవుతోంది. నడిరోడ్డు పైన అలసి పడిపోయిన వృద్ధురాలిని కనీసం రోడ్డు పక్కన కూర్చుండబెట్టే దిక్కే లేకుండా పోయింది. వందల కొద్ది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి కానీ, ఒక్కరు కూడా పట్టించుకోకపోవడం కనుమరుగవుతున్న మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తుంది. సాటి మనుషుల కష్టాల్లో పాలు పంచుకోవడానికి కూడా ఒకటికి నూరుసార్లు ఆలోచిస్తోంది ప్రస్తుత మానవ సమాజం. అయితే మనుషులలో ఇంకా మానవత్వం చనిపోలేదు, కొనఊపిరితో ఇంకా బతికే ఉంది అన్నట్లుగా అడపాదడపా కొన్ని సంఘటనలు జరుగుతున్నాయి. తాజాగా అలాంటి సంఘటన వెంకటాపూర్ గ్రామంలోని ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. అది ఒక రోడ్డుపై జరిగిన సంఘటన, ఆ రోడ్డుపై ఉన్న వాహనదారులలో కనీస మానవత్వం లేకపోవడం చూస్తే మాత్రం దిగ్భ్రాంతి కలిగిస్తుంది. వివరాల్లోకి ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ శివారులో మతస్థిమితం లేకుండా తిరుగుతూ ఓ వృద్ధాలు రోడ్డు మధ్యలో పడుకుంది. విధి నిర్వహణలో భాగంగా అటుగా వెళుతున్న బుర్కా బాబ్జి నమస్తే తెలంగాణ, చంద్రమోహన్ రెడ్డి ఆంధ్రప్రభకి కంట పడింది. మానవతా దృక్పథంతో ఆ వృదురాలిని రోడ్డుపై నుండి లేపి పక్కన ఉన్న కుమ్మరి మల్లయ్య ఇంటి ఆవరణలో కూర్చోబెట్టారు. ఆకలి అవుతుందని అడగడంతో వెంటనే వెంకటాపూర్ లోని హెూటల్ నుంచి టిఫిన్ తీసుకువచ్చి తన ఆకలిని తీర్చారు. అప్పటికే రోడ్డుపై వందల మంది వెళ్తున్న ఎవరు కూడా పట్టించుకోకుండా వెళ్తున్నారు. అందరిలా చూసి వెళ్లకుండా వృద్ధురాలి ప్రాణాలను కాపాడిన విలేకరులను పలువురు అభినందించారు. టిఫిన్ తిన్న తర్వాత కుదుటపడిన వృదురాలు ఆ పక్కనే ఉన్న ఆది పెరుమళ్ళ ఆలయానికి వెళ్లి హనుమాన్ భక్త బృందంతో కలిసి భోజనం చేసి అక్కడినుండి ఆ వృద్ధురాలు వెళ్ళినట్టు హనుమాన్ భక్త బృందం సభ్యులు తెలిపారు. విషయం తెలిసి సదరు వాహనదారులపై దుమ్మెత్తి పోస్తుంది మానవ లోకం. అందరిలా కాకుండా వృద్ధురాలికి సహాయ సహకారాలు అందించిన జర్నలిస్టులపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు మానవతావాదులు.

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారు..!!

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. మార్చి 12వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. మార్చి 27వ తేదీ వరకూ ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన కేబినెట్ భేటీ సుదీర్ఘంగా కొనసాగుతోంది. ఈ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కొత్తగా 10,950 విలేజ్ లెవల్ ఆఫీసర్ పోస్టులు, కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలకు 217 పోస్టులు మంజూరు చేస్తూ కేబినెట్ తీర్మానం చేసింది.10 జిల్లా కోర్టులకు 55 పోస్టుల మంజూరుకు ఆమోదం తెలిపింది. మరోవైపు రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బృందం మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై కాంగ్రెస్ హైకమాండ్ తో చర్చించనున్నది. ఆశావహుల సంఖ్య భారీగా పెరగడంతో ఎటూ తేల్చుకోలేక పోతున్నట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా ఎంపీలు, ఎమ్మెల్యేలు వెళ్లనున్నారు.

# వాద్వానీ ఫౌండేషన్‌తో ఏపీ ప్రభుత్వ అవగాహన ఒప్పందం

**- మంత్రి లోకేశ్ సమక్షంలో ఎంవోయూపై సంతకాలు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** పరిపాలనలో ఎమర్జింగ్ టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో వేగం సాధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వాద్వానీ ఫౌండేషన్ నడుమ అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు చేశారు. రాష్ట్రంలో కృత్రిమ మేధ ఆధారిత సర్వీస్ డెలివరీ ట్రాన్స్ ఫార్మేషన్, పాలసీ మేకింగ్, కెపాసిటీ బిల్డింగ్ ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), జనరేటివ్ ఏఐ, డ్రోన్లు, ఇతర అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలు వివిధ ప్రభుత్వ విధుల్లో సమర్థవంతంగా వినియోగానికి ఈ ఒప్పందం దోహదపడుతుంది. ఏపీ ప్రభుత్వం తరపున ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, వాద్వానీ ఫౌండేషన్ తరపున వాద్వానీ సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ (డబ్ల్యుజిడిటి) సీఈవో ప్రకాశ్ కుమార్ లు ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ ఏఐ వినియోగం ద్వారా పౌరసేవలు, పాలనా సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆంధ్రప్రదేశ్ కట్టుబడి ఉందని తెలిపారు. ఏఐ ఆధారిత పాలసీ ఫ్రేమ్ వర్క్ ను నిర్మించడానికి, సర్వీస్ డెలివరీని మెరుగుపరచడానికి, అధునాతన డిజిటల్ నైపుణ్యాలతో కూడిన శ్రామిక శక్తిని నిర్మించడానికి వాద్వానీ ఫౌండేషన్ సహకరిస్తుందని లోకేశ్ చెప్పారు. వాద్వానీ ఫౌండేషన్ డబ్ల్యుజీడీటీ సీఈవో ప్రకాశ్ కుమార్ మాట్లాడుతూ పాలనా పరివర్తనలో ఒక మార్గదర్శక దశను ఏఐ వినియోగంతో రూపొందించడమే ఈ ఒప్పందం లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులను నైపుణ్యవంతం చేసి, తద్వారా పౌరసేవలను మెరుగుపర్చేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించడంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

### ఎంవోయూ ముఖ్యాంశాలు

1. డ్రైవింగ్ సర్వీస్ డెలివరీ ట్రాన్స్ ఫార్మేషన్ – పాలనా ఫలితాలను మెరుగుపరచడానికి, సేవా సామర్థ్యాన్ని పెంచడం, డిజిటల్ అంతరాన్ని భర్తీచేయడానికి ఇప్పటికే ఉన్న అప్లికేషన్ లలో ఏఐని ఇంటిగ్రేట్ చేయడం.
2. పాలసీల రూపకల్పనలో ఎమర్జింగ్ టెక్నాలజీస్ వినియోగం – డేటా విశ్లేషణ ద్వారా ఉత్పన్నమయ్యే లోతైన అంతర్దృష్టి విధాన నిర్ణయాలను మెరుగుపర్చి తద్వారా పాలనలో సులభతర విధానాలను అమలుచేయడం.
3. ప్రోగ్రామ్ లు, స్కీమ్ ల సమీక్ష – ప్రస్తుతమున్న ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను ఆప్టిమైజ్ చేయడానికి ఏఐ, డిజిటల్ పరిష్కారాలను వర్తింపజేయడం వాటిని మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా పౌర కేంద్రీకృతంగా మార్చడం.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588